# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 19, డిసెంబర్ 2024 | 16 పేజీలు



## రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి

### కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ వినతి



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

2లో...




2 లో..

### ఆరోపణలు వచ్చిన చోటే మళ్లీ

# విధులా..?

సిరిసిల్ల ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోక్సో కేసులు నమోదు అయినా ఆరోపణలు వచ్చిన.. వేరే చోటికి బదిలీ చేశారు. కానీ సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగరంలో ఒక ఉపాధ్యాయునిపై ఆరోపణల వచ్చి పోలీసులు మరియు షీ టీం ఒకరోజు పూర్తిస్థాయి విచారణ చేసి వదిలేశారు.తర్వాత సదరు ఉపాధ్యాయుడు మెడికల్ సెలవులలో వెళ్లడం గమనార్హం.




2 లో..

### పోషకాహార లోపం లేని జిల్లాగా

# మార్చాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోషణ కమిటీ సమావేశం జరిగింది.

### పది పరీక్షల్లో

## ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యచరణ

### ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ



2 లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రాబోయే మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటి నుంచి ప్రణాళిక సిద్ధం చేసుకొని విద్యార్థుల స్థాయి పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## వేములవాడలో వ్యక్తి దారుణ హత్య



వేములవాడ టౌన్, ప్రభాత వార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం ఉదయం దారుణ హత్య జరిగింది. నూకలమర్రి గ్రామానికి చెందిన రషీద్ (35) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు కోనయ్యపల్లి రహదారిలో హోండా యాక్టివా షోరూం పక్కనే కత్తులతో విచక్షణా రహితంగా నరికి చంపారు.

2లో...

# 224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి

మొదటి పేజీ తరువాయి..

బుధవారం ఆయన ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ దృష్టికి తీసుకొచ్చినట్లు సంజయ్ తెలిపారు.. ముఖ్యంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనను ఆయన ముందుంచినట్లు వివరించారు. కేశవపట్నం నుంచి పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని కోరారు.అదేవిధంగా చొప్పదండి మండలం ఆర్నకొండ నుండి గోపాల్ రావుపేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని విజ...ప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోతూరు రోడ్ , బావుపేట ఖాజీపూర్ వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజ...ప్తి చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంజయ్ వెల్లడించారు.



# పోషకాహార లోపం లేని జిల్లాగా మార్చాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తూ పోషణ లోపం లేని జిల్లాగా మార్చాలని ఆదేశించారు. జిల్లాలో తీవ్ర లోప పోషణతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని వైద్య శాఖ సహకారంతో ఎన్.ఆర్.సి కి పంపించాలన్నారు. ఎన్.ఆర్.సి లో ప్రత్యేక ఆహారం, చికిత్స ద్వారా పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా పోషణ వాటిక ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించాలన్నారు. మునగ, కరివేప, నిమ్మ వంటివి ఆహారంలో భాగంగా తీసుకోవాలని చెప్పారు. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఐరన్ వంటి పోషకాలు అందుతాయని అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనాలని సూచించారు. పోషకాహారం పట్ల గ్రామాల్లో వార్డుల్లో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో




అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, వైద్య అధికారి వెంకటరమణ, డీఈఓ జనర్దన్ రావు, డీపీవో రవీందర్, సీడీపీఓలు, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యచరణ

మొదటి పేజీ తరువాయి..

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటి నుంచి ప్రణాళిక సిద్ధం చేసుకొని విద్యార్థుల స్థాయి పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీయల్ క్లాసెస్ నిర్వహించాలని, ముఖ్యంగా రీడింగ్ స్కిల్ పెంచాలని, 8, 9వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్త పి.ఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ఆరోపణలు వచ్చిన చోటే మళ్లీ విధులా..?

మొదటి పేజీ తరువాయి..

తిరిగి అదే పాఠశాలలో సదరు ఉపాధ్యాయుడు బుధవారం రోజు విధులకు హాజరయ్యాడు. ఈ విషయమై ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లను ఫోన్లో వివరణ అడగగా తమకు సమాచారం లేదని అన్నారు. సదరు ఉపాధ్యాయుడు ఈరోజు పాఠశాలలో విధులకు రాగానే అదే పాఠశాలలో పనిచేస్తున్న సహ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు భయభ్రాంతులకు లోనై వారి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు.ఫోక్సో ఆరోపణలతో రెండు రోజులు విచారణకు హాజరై తిరిగి ఇదే పాఠశాలలో విధులకు హాజరు కావడం వల్ల విద్యార్థుల పైన మరియు సదరు ఉపాధ్యాయుల పైన పగ తీర్చుకునే అవకాశం ఉంటుంది.ఈ విషయమై జిల్లా విద్యాధికారులు విద్యార్థులను కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.మూడుపులు ముడితేనే అదే పాఠశాలలో విధులలో చేరడానికి అనుమతి ఇచ్చినట్టు ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.




# వేములవాడలో వ్యక్తి దారుణ హత్య....?

మొదటి పేజీ తరువాయి..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... రషీద్ తలతో పాటు మొత్తం 20 చోట్ల దాడిచేసినట్లు గాట్లు ఉన్నాయని సమాచారం. హత్య చాలా పాశవికంగా జరిగిం దని పోలీసులు తెలిపారు. మృతుడి మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిమిత్తం సిద్ధం చేశారు. మృతునికి భార్య సిరిన్, ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. దారుణ హత్య నేపథ్యంలో కుటుంబం కన్నీటి పర్యంతమవుతూ...తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రషీద్ గంగాధరలో డాక్యుమెంట్ రైటర్‌గా పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ హత్యకు పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను త్వరగా గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ దారుణ హత్య వేములవాడ పట్టణంలో తీవ్ర కలకలాన్ని రేపింది. కాగా దారుణ హత్యతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.



## బేడ బుడగ జంగం కులానికి 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని వినతి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** మాల, మాదిగలతో కలపకుండా సపరేట్ గా ఏర్పాటు చేసి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలని జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షామీమ్ అక్తర్ ని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... ఎస్సీ ఉప కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగం కులానికి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో నివసిస్తున్న వారిలో ఇప్పటికీ పూరి గుడిసెలలో నివసిస్తున్న బేడ బుడగ జంగం కులానికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 30 శాతం కేటాయించాలని అన్నారు. హైదరాబాద్ లో బేడ బుడగ జంగం కులానికి వెయ్యి గజాల స్థలం ఇచ్చి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జన సంఘం గౌరవ అధ్యక్షులు తుర్పాటి లింగయ్య, నాయకులు రేవెల్లి వెంకటేష్, చింతల అంజి, నూనె మల్లయ్య, రాజయ్య, వెంకటేష్, రవీందర్, రమేష్, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ కు వినతి.....** ఏకసభ్య కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జడ్జి షామీమ్ అక్తర్ కి జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ బుధవారం ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో 59 షెడ్యూల్ కులాలను వారి వారి సంఖ్యను బట్టి రిజర్వేషన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పుని ఇవ్వడం జరిగిందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుండి తొలగించాలని రాజ్యాంగంలో స్పష్టంగా రాశారని అన్నారు. ఎస్సీ కులంలో 59 కులాలకు సంబంధించిన ప్రతి చిన్న కులానికి న్యాయం జరగాలని, ఎవరి వాట వారికి దక్కాలని, అందుకే ఏ,బి,సి,డి వర్గీకరణ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రత్నం, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాం సారయ్య, నాయకులు ములుగూరి కొమరయ్య, ద్రవిడ మహాసభ కన్వీనర్ రామ్ రాజేశ్వర్, ఇమ్మడి రాజయ్య, రొంటాల కుమారస్వామి, శనిగరం భాస్కర్, ఇమ్మడి కిరణ్ పాల్గొన్నారు.

## " వార్తా కథనానికి స్పందన"
## స్పీడ్ బ్రేకర్ సమస్యను పరిష్కరించడానికి ఎంపీడీవో చర్యలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** ప్రమాదాలను నివారించడానికి స్పీడ్ బ్రేకర్‌ను తొలగించాల్సిన అవసరాన్ని ఇటీవలే వచ్చిన " వార్తా కథనానికి " ఎంపీడీఓ బాబు స్పందించి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లోని స్పీడ్ బ్రేకర్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గుండె బాబు బుధవారం పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ప్రాంతంలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను గుర్తించి వాటి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో ఎంపీడీఓ బాబుతో పాటు కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, రోడ్లు, భవనాల శాఖ అధికారులు ఉన్నారు. వీరంతా కలిసి ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని పరిశీలించి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గల పరిష్కార మార్గాలపై చర్చించారు. స్పీడ్ బ్రేకర్ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎంపీడీఓ బాబు హామీ ఇచ్చారు. స్పీడ్ బ్రేకర్‌కు మరమ్మతులు చేయడం లేదా తొలగించడంతో పాటు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలోని ప్రయాణికుల భద్రతపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు.



## ప్రత్యేక వాహన తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక మున్సిపల్ చౌరస్తాలో ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ప్రత్యేక వాహనాల తనిఖీని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్, వెహికిల్ రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ పేపర్లు, ఫిట్నెస్ సర్టిఫికేట్లను పరిశీలించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు వాహనాన్ని నడుతున్నప్పుడు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు.

## సిరిసిల్ల డిపోను సందర్శించిన కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ. కుర్షీద్ షా ఖాన్ బుధవారం సిరిసిల్ల డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ రూట్ల మరియు బస్సుల వివరములు అడిగి తెలుసుకున్నారు. మా లక్ష్మి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ గ్రామాలకు బస్సుల సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంలో కరీంనగర్ ఈడి రీజినల్ మేనేజర్ తీ. రాజు. డిప్యూటీ ఆర్ ఎం( ఓ) భూపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అడవి శ్రీరాంపూర్‌లో యుద్ధప్రాతిపదికన ఇంటర్నెట్ కనెక్షన్ పనులు

### - టీ ఫైబర్, పయనీర్ కంపెనీ అధికారి వెంకట్

ముత్తారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త.



టీ ఫైబర్ ద్వారా పైలెట్ ప్రాజెక్ట్ రాష్ట్రంలోని మూడు గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటి ఇంటర్నెట్ కనెక్షన్ పనులు ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో యుద్ధప్రాతిపదికన చేపడు తున్నట్లు టీ ఫైబర్, పయనీర్ కంపెనీ అధికారి వెంకట్ తెలిపారు. బుధ వారం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో చేపడు తున్న ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్ పనులను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 8న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వర్చువల్‌గా టీ ఫైబర్ ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్ పనులను ప్రారంభించారని, అప్పటి నుంచి ప్రతీ ఇంటికి కేబుల్ వైర్ లాగుతూ కనెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## గంజాయి మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### - మంథని సిఐ బి.రాజు

### - రూ.1.20లక్షల విలువజేసే 12 గంజాయి మొక్కల స్వాధీనం

ముత్తారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని వడ్డెరకాలనీకి చెందిన రేపాల గట్టయ్య అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు సాగు చేస్తుండగా ముత్తారం పోలీసులు అరెస్ట్ చేశారు. నిషేధిత గంజాయి సాగుచేస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ వడ్డెర కాలనీకి చెందిన గట్టయ్య ఇంటి ఆవరణలో మంగళవారం మండల వ్యవసాయాధికారి జె.అనూషతో కలిసి పరిశీలించారు. గట్టయ్య తన ఇంటి ఆవరణలో 12గంజాం మొక్కలను సాగుతు చేస్తున్నాడని గుర్తించి ఆయనపై కేసు నమోదు చేసి, రూ.1.20లక్షల విలువజేసే 12 గంజాయి మొక్కల స్వాధీనం ముత్తారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు మంథని సిఐ బి.రాజు మంథని పోలీస్ స్టేషన్‌లో బుధవారం అరెస్ట్ వివరాలను వెల్లడించారు. అనంతరం మంథని కోర్టులో హాజరు పరిచారు. ఎవరైనా నిషేధిత గంజాయి సాగు చేసిన, అమ్మిన, కొన్న, వినియోగించిన, సరఫరా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లో సంస్థ స్థాయి 55వ రక్షణ పక్షోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం బి.వెంకటయ్య, ప్రోగ్రాం కన్వీనర్, జీఎం ఈఅండ్ఎం సెంట్రల్ వర్క్‌షాప్ దామోదర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కన్వీనర్, జీఎం ఈఅండ్ఎం సెంట్రల్ వర్క్‌షాప్ దామోదర్ రావు మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల మాత్రమే ప్రమాదాలు జరుగుతాయని, అలసత్వం, నిర్లక్ష్యం వీడి చేస్తున్న పని పట్ల శ్రద్ధ పెట్టి పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం గత సంవత్సరం సేఫ్టీ కమిటీకి వచ్చిన బహుమతిని అందించారు. తదనంతరం ఉద్యోగులే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి.నరేంద్ర కుమార్, పి.అప్పరావు, పి.రాజ్‌కుమార్, నాగసాయి, సందీప్, కోదండ రాం, మదన్ గోపాల్, టి.సత్యనారాయణ, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారులు నర్సింహా రావు, ఎం.రాముడు, సంతోష్ కుమార్, అశోక్, ఎర్రన్న, నారాయణ తదితరులున్నారు.

## కోర్టు కానిస్టేబుల్ సస్పెండ్

కొడిమ్యాల, ప్రభాత వార్త:

విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొడిమ్యాల మండలంలో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కళ్యాణ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సస్పెండ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఓ కేసులో విధుల్లో అలసత్వం వహించిన విషయంలో అవకతవకలకు పాల్పడిన కొడిమ్యాల మండల కోర్టు కానిస్టేబుల్ కళ్యాణ్ పై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విచారణ జరిపి అతడిని సస్పెండ్ చేయడంతో పాటు అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

# నేరాలు-దారుణాలు

## భార్య, తల్లి చేతిలో వ్యక్తి హత్య

ప్రభాతవార్త, కొడిమ్యాల:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన పెద్ది మల్లయ్య తండ్రి నరసయ్య యొక్క కొడుకు అయిన పెద్ది రాజశేఖర్ తండ్రి పెద్ది మల్లయ్య (33) కుర్మ అను వ్యక్తి తాగుడుకి బానిస అయ్యి రోజు ఇంట్లో వాళ్ళని కొట్టుండే వాడని అదే విధంగా ఈ నెల 17వ తేదీ రోజున రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న మృతుడు రాజశేఖర్ యొక్క తల్లి కొమురవ్వ మరియు భార్య నర్మదను కొడుతుండగా తల్లి కొమురవ్వ యొక్క చేతి కర్రతో భార్య నర్మద ఇద్దరు కలిసి మృతుడు పెద్ది రాజశేఖర్ ని కొట్టి అట్టి విషయాన్ని రాజశేఖర్ భార్య నర్మద తన తమ్ముడు కడారి మహేందర్ కి తెలుపగా అతను వచ్చి వారు ముగ్గురు కలిసి మృతుడిని బాత్రూమ్ లో తాళం వేసి పెట్టగా మరుసటి రోజు ఉదయం చూడగా పెద్ది రాజశేఖర్ చనిపోయాడని మృతుడి తండ్రి కొడిమ్యాల పోలీసు వారికి ఈ నెల 18వ తేదీ బుధవారం రోజున ఉదయం 9 గంటలకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొడిమ్యాల ఎస్ ఐ సందీప్ తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కుతాల నరేష్ (26) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు వివరాల ప్రకారం నిరుపేద కుటుంబానికి చెందిన కావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల తాళలేక పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్యతో లత, కూతుర్లు శాన్వి, జస్విక, కొడుకు అక్షయ్‌లున్నారు.

## కోర్టు కానిస్టేబుల్ సస్పెండ్

### - కేసు నమోదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విధుల్లో నిర్లక్ష్యం వహించిన కోర్టు కానిస్టేబుల్ను సస్పెండ్ చేసి కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు ఓ కేసులో విధుల్లో అలసత్వం వహించి న విషయంలో అవకతవకలకు పాల్పడిన కొడిమ్యాల మండల కోర్టు కానిస్టేబుల్ కళ్యాణ్ పై విచారణ జరిపి అతడిని సస్పెండ్ చేయడంతో పాటు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

## కాలువ నీటి కోసం ఒకరిపై ఒకరు దాడి

### -పోలీస్ స్టేషన్ లో ఇద్దరు ఫిర్యాదు

చందుర్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:

కాలువ నీటి కోసం ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా ఇద్దరికీ గాయాలై ఆసుపత్రి పాలైన సంఘటన చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మారుపాక నర్సయ్య, నేరెళ్ల రాజేశం ల పొలాలను ఆనుకొని ఎల్లంపల్లి కాలువ ద్వారా నీరు ప్రవహిస్తోంది. ఆ నీటి కోసం ఇద్దరికీ వివాదం తలెత్తింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఇరువురికి గాయాలయ్యాయి. మారుపాక నర్సయ్య అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలవడంతో 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. కాగా ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు కోరుట్లవేములవాడ ప్రధాన రహదారిపై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రుద్రంగి గ్రామానికి చెందిన కంటె రాములు(70) మృతి చెందారు. మరో యువకుడు గడ్డం సంజయ్కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి గ్రామానికి చెందిన కంటె రాములు తన ద్విచక్ర వాహనంపై బస్టాండ్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన గడ్డం సంజయ్ మరో యువకుడితో కలిసి ద్విచక్ర వాహనంపై రుద్రంగి నుండి సిరిసిల్లకి వెళ్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో కంటే రాములు, గడ్డం సంజయ్కు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. తీవ్రగాయాలైన వారిని అంబులెన్స్‌లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మా ర్గమధ్యలో కంటే రాములు మృతి చెందాడని తెలిపారు. గడ్డం సంజయ్కు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త



అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వానిన సీపీఐ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు అన్నారు. సి.ప్రభాకర్ భవన్‌లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు కేటాయించాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే నిర్వమిస్తున్న సరైన లబ్దిదారులను ఎంపిక చేయటంలో నిర్లక్ష్యం చేయవద్దని పారదర్శకంగా ఉండాలని వివరించారు. గత ప్రభుత్వంలో పాదయాత్రల పేరున ప్రతి వార్డులో మాజీ ఎమె ల్యే విద్యాసాగర్‌రావు సర్వే జరిపి 15వందల మంది అర్హులైన ఉన్నారని, వారి సర్వేలో తేల్చి చెప్పారని, వారందరికీ డబుల్‌బెడ్ రూంలు ఇస్తామని కేవలం డ్రా తీసి 80మంది వరకే ఇచ్చేసి చేతులు దులిపేసారన్నారు. ఆ ప్రభుత్వ వ్యతిరేకతతో ఓట్లతో తగిన విధంగా గుణపాఠం చెప్పారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వస్తే ఇందరిమ్మ ఇండ్ల పేరున సర్వే జరిపి ఇల్లు కట్టించి ఇస్తామని స్థలం ఉంటే రూ.5లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించిందని, సంవత్సరం గడిచిన ఇంతవరకు సరియైన లబ్దిదారులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాము గుర్తించి వారికి అర్హులైన పేదలుగా సర్వే జరిపి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, మాజీ కార్యదర్శి ఎద్దంటి భూమయ్య, సీపీఐ నాయకులు ఎండి.మౌలానా, హన్మంతు, దేవదాస్, రాంబాబు, రాధ, మహేష్, రామయ్య, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## బ్రహ్మ కుమారీస్ కోరుట్ల సేవా కేంద్రం రజతోత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



ప్రజాహిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కోరుట్ల శాఖ రజతోత్సవాల సందర్భంగా సంస్థ హైదరాబాద్ సబ్‌జోన్ ఇంచార్జీ రాజయోగిని బ్రహ్మకుమారీ కుల్దీప్ దీదీజీ కోరుట్ల నగరానికి విచ్చేయగా నగరంలోని నందీచౌక్ వద్ద మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ దంపతులు వారికి ఘన స్వాగతం పలికారు. వారితో పాటూ బ్రహ్మకుమారీస్ కోరుట్ల శాఖ ఇంచార్జీ బికె.రాజేశ్వరి, కరీంనగర్ బ్రహ్మకుమారీస్ ఇంచార్జీ రాజయోగిని బ్రహ్మకుమారీ విజయ, సంస్థ సేవాధారులు, సభ్యులు పుష్పగుచ్చాలను సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం స్వాగత గానాలు, సందేశాత్మక గీతాల శకటంతో, శివధ్వజాలతో అలంకరించిన మోటర్ సైకిళ్ల స్వాగత ర్యాలీతో దీదీజీని సంస్థ సభ్యులు కల్లూర్‌లోని శివసాయి ప్రెస్టీజ్ పార్క్‌లో నిర్మించి విశ్వకళ్యాణి భవనానికి తీసుకెళ్లారు. పార్క్ గేట్ నుండి కేంద్ర వరకు కలశాలతో, బతుకమ్మ ఆటలతో, పంచతత్వాల వేషదారణతో సంస్థ సభ్యులు శోభయాత్రతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌ను అవమానిస్తారా

## -జువ్వాడి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన జువ్వాడి స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్లో అంబేడ్కర్ పట్ల చేసిన అనుచిత వా ఖ్యలు అత్యంత దురదృష్టకరమైనదని, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ వల్లనే అమిత్‌షా కేంద్రహోం మంత్రి కాగలిగేర అనే విషయాన్ని మరిచిపోద్దన్నారు. బీజేపీ నాయకులకు రాజ్యాంగ పట్ల గౌరవం లేదని వారికి ఉన్నదల్లా మనువాద సంస్కృతి మాత్రమేనన్నారు. బీజేపీనాయకులు రాచరిక పాలన కోరుకుంటున్నారని, రాజులు కాకుండా ప్రజలు పాలకులుగా మారే వ్యవస్థ భారత రాజ్యాంగం కల్పించిందని, రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ పట్ల బీజేపీ నాయకులకు చిన్నచూపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, నియోజకవర్గ అధ్యక్షులు ప్రణయ్, వాసం అజయ్, హరీష్, రాజేష్, సందీప్, రిజ్వాన్, వెంకట్‌రెడిడ, నర్సయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

శాయంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శాయంపేట ఎస్సై గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జక్కుల పరమేష్ ను కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎస్సైని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి పక్షపాతం లేకుండా మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్సై కి సూచించారు.ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి,చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, రంగు బాబు,మారపెల్లి కట్టయ్య,వరదరాజు, మార్కండేయా,రవిపాల్, కొమ్ముల విష్ణు,బడుగు అశోక్, అంకేశ్వరపు కుమారస్వామి పాల్గొన్నారు.



## శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆహ్వానించిన మాజీ మంత్రి రాజశేఖర్ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తన మనవరాలి సారీ ఫంక్షన్ కి ఆహ్వానించిన మొదటి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ జి రాజేష్ గౌడ్ తెలం గాణ రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూద నాచారిని మర్యాద పూర్వకంగా కలిసి తన మనవరాలి సారీ ఫంక్షన్ కి ఆహ్వానించిన మొదటి తెలం గాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ జి రాజేష్ గౌడ్ జగిత్యా ల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , ఎమ్మెల్సీ ఎలగందుల రమణ ను కలిసి తన మనవరాలి సారీ ఫంక్షన్ కి ఆహ్వానించిన మొదటి తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ జి రాజేష్ గౌడ్

## మినీ వ్యాన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభించిన ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల ప్రభాతవార్త



ఓదెల మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయ మండల మినీ వ్యాన్ వెల్ పర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓదెలలో వ్యాన్ అడ్డాను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వ్యాను అసోసియేషన్ మండల కమిటీని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి ,బోడకుంట శంకర్ మండల మినీ వ్యాన్ వెల్పర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బీరం స్వామి ,గౌరవ అధ్యక్షులు శేర్ల గురప్ప ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కే సతీష్ పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపతి సదానందం సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ వంగ రాయమల్లు పెండం సమ్మయ్య అల్లం సతీష్ రాపెల్లి రాజయ్య కానుగంటి శంకరయ్య రామినేని రామచంద్రం మినుగు సంతోష్ భోగే సదానందం క్యాతం వెంకన్న బీరం బుచ్చయ్య గుండవేని ఐలయ్య అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొంగోని రమేష్ ప్రధాన కార్యదర్శి బీరం రవి సంఘం సభ్యులు బీరం శంకర్ పొలం రాజ్ కుమార్ పిట్టల మహేందర్ పిట్టల రవి బొంగోని అజయ్ శేర్ల రాజ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ఉద్యోగి తానుపనిచేసిన యూనివర్సిటీకి కృతజ్ఞతతో ఉండాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :



ఉద్యోగి తాను పని చేసిన య యూనివర్సిటీ కి కృతజ్ఞత తో ఉండాలని కాకతీయ యూనివర్సిటీ ఫై నాన్సు ఆఫీసర్ తోట రాజయ్య అన్నారు, విశ్వ విద్యాలయ అతిథిగ ృహంలో 1992లో నియామకమైన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యోగుల నుద్దేశించి మాట్లాడారు. తోటి ఉద్యోగులకు తమలో ఉన్న వ్యక్తిగత, పనినైపుణ్యాలను పంచుకోవాలి, ఇదే ఉత్సాహంతో తోటి ఉద్యోగులకు మార్గదర్శంగా ఉండాలి అన్నారు. ఈ సందర్భంగా ఇటివల ఉద్యోగ విరమణ చేసిన ఆడిట్ విభాగ సూపరింటెండెంట్ రమేష్ పురంను అభినందించారు. 1992వ సంవత్సరంలో 29మంది ఉద్యోగంలో ప్రవేశించి, 30సంవత్సరాలకు పైగా సుధీర్ఘ ఉద్యోగజీవిత ప్రయాణంలో వచ్చిన ఒడిదొడుకులను, ఆటు పోట్లను, సాధక బాధలను, పదోన్నతులను, ముందు ముందు పనివిధానంలో వస్తున్న మార్పులపై చర్చించారు. మూడుదశాబ్దాల ఉద్యోగ జీవితంలో వచ్చినపదోన్నతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసుకున్నారు. పనివత్తిడి, సమర్ధత పెంచుకోవటానికి అప్పుడప్పుడు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని నిర్ణయానికి వచ్చారు.

## మారేపల్లి శేఖర్ పైచర్యలు తీసుకోవాలి

డిసెంబర్ 18, ప్రభాతవార్త బాలసముద్రం :

17/12/2024 రోజు వార్తా పత్రికలో వచ్చిన కథనం ప్రకారం టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్ నాగయ్య గార్లు పత్రికా ముఖంగా మా ట్లాడ'తూ మారేపల్లి శేఖర్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మాత్రమేనని , అతను వరంగల్ రీజినల్ కమిటీకి ఇన్చార్జి కాదని పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పర్యటనలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శించారు.కాసం ఈశ్వరయ్య గారి ఇంటిలో దొంగలు ఈశ్వరయ్యని గాయపరచి నగదు బంగారం చోరీ చేయగా వారిని వారి నివాసంలో కలిసి పరామర్శించి,పోలీస్ అధికారులతో మాట్లాడి త్వరిత గతిన దొంగలను గుర్తించి,సొమ్ము బంగారం రికవరీ చేయాలని పోలీస్ అధికారులతో మాట్లాడరు,మండల కేంద్రానికి చెందిన నడిపెల్లి మల్లేష్ కి ఇటీవల పాము కాటు కు గురి కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా డైరెక్టర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,నాయకులు నారపాక రమేష్,మాజీ ఉప సర్పంచ్ హరీష్,కృష్ణ రావు,,రమణారావు, చల్ల రాములు, జలంధర్,రాజన్న,రాజేశం, ఎస్సె కుమార స్వామి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని మైనింగ్ వాహనాల తనిఖీ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ మోతే బైపాస్ రహదారి గుండా వెళ్లే మైనింగ్ వాహనాలను మంగళవారం మైనింగ్ ఏడి జై సింగ్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ రాయల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రావులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు నిబంధనలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ తరలిస్తున్న వాహనాలకు జరిమానా విధించారు

## డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల కల సాకారం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో జగిత్యాల పట్టణ 36వ వార్డు కి చెందిన చెట్పల్లి కిషన్ విమల దంపతుల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దశాబ్దన్నర క్రితం అర్బన్ హౌసింగ్ కాలని ఏర్పాటు చేయటం జరిగింది .గత ప్రభుత్వం లో 4520 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం లో డబల్ బెడ్ రూం ఇండ్ల పాత బకాయిలు,మౌలిక సదుపాయాలు డ్రైనేజ్ లు,సెప్టిక్ ట్యాంక్ ,కరెంటు,నీటి వసతుల కోసం దాదాపు 66 కోట్ల నిదులు మంజూరు చేయటం జరిగింది.గతం ప్రభుత్వం లో కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్ల ను ఏ నియోజకవర్గం లో కూడా నిర్మించలేదు... జగిత్యాల లో మాత్రమే 4520 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.ప్రజల డబ్బు ప్రజల అవసరాలు,అభివృద్ధి కి కేటాయించడం ప్రజా ప్రతినిదులు బాధ్యత..అతి త్వరలోనే డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేసి,లబ్దిదారుల అందరికే అందించే విధంగా ప్రయత్నం చేస్తా అని అన్నారు ఎమ్మెల్యే.ఆహ్వానించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి ,తిని శరన్, నాయకులు ప్రబాత్ సింగ్ ఠాగూర్ ,శ్రీరామ్ బిక్షపతి ,పోతూనుక మహేష్,రంగు మహేష్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండలం లోని అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాయికల్ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల గురించి, నీలివి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి, ఆదర్శ బోధనా పద్ధతుల గురించి చర్చించడం జరిగింది. మరియు బోధనోపకరణాలను తయారు చేసి ప్రదర్శించటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనతో పాటు పాఠశాల నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని మరియు విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రణాళికల ఆధారంగా బోధించాలని, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు సకాలంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మామిడాల శ్రీనివాస్, జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, మండల రిసోర్స్ పర్సన్ ఉషకోల రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గూరు స్కూల్ కాంప్లెక్స్ మీటింగును సందర్శించిన జిల్లా విద్యాధికారి

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో బుధవారం రోజున ఎంపీపీ ఎస్ తుంగూరులో ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించగా సమావేశానికి జిల్లా విద్యాధికారి రాము సందర్శించారు. డీఈవో గారు మాట్లాడుతూ తొలి మెట్టు ఎఫ్.ఎల్.ఎన్ లో సాధించవలసిన సామర్థ్యాలు చదవడం, రాయడం ,చతుర్విధ ప్రక్రియలు తెలుగు ,ఆంగ్లం ,గణితం లో కనీస సామర్థ్యాలు సాధించాలని వాటి కొరకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేయడంతో పాటు తరగతి గదిలో ప్రతి ఉపాధ్యాయుడు బోధనోపకరణాలను టిఎల్ఎం ను ఉపయోగించి విద్యార్థులకు కృత్యాధార బోధన ద్వారా సత్ఫలితాలు సాధించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు., అనంతరం జెడ్పిహెచ్ఎస్ తుంగూరు ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులు 100 ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచనలు ఇచ్చారు ,మధ్యాహ్న భోజనమును పరిశీలించారు.స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం లో కాస్ట్ నో కాస్ట్ తో తయారు చేసిన బోధనోపకరణాలను డీఈఓ పరిశీలించి ప్రదర్శించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ మహేష్ ,మండల విద్యాధికారి సిరువ నాగభూషణం , స్కూల్ కాంప్లెక్స్ తుంగూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి , రిసోర్స్ పర్సన్స్ జూపాక సుదర్శన్, మారంపల్లి లచ్చయ్య, ఎం రమాదేవి ,సుజాత తుంగూరు ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం హేమలత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మంత్రిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గానికి టూరిజం ప్రాజెక్ట్ మంజూరు చేయాలని, జగిత్యాల అర్బన్ మండలం అంబారీ పేట్ లో నగర వన్ ప్రాజెక్ట్ మరియు బీర్ పూర్ మండల రోళ్ళ వాగు ప్రాజెక్ట్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసే విధంగా నిదులు మంజూరు చేయాలని కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. సానుకూలంగా స్పందించిన మంత్రి టూరిజం ప్రాజెక్ట్ ,ని ధుల మంజూరుకు హామీ ఇచ్చారని తెలిపారు ఎమ్మెల్యే.

## అధ్యాపకులను ఘనంగా సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ మహమ్మద్ తాహిర్ హుస్సేన్ మరియు గణిత శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ టి స్వరూప రాణి ఇటీవల పీహెచ్డీ ని పూర్తిచేసిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజయ్య వృక్ష శాస్త్ర విభాగాధిపతి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరుకోవల శ్రీనివాస్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేళ్ళ సంజీవ్, మధు రాజేష్, ఎలిజబెత్ రాణి డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కే కిరణ్ మై, డాక్టర్ బి ప్రకాష్, డాక్టర్ బోర్ల వెంకటేశ్వర్లు,రవీందర్రావు, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మామిడిపల్లి సత్య ప్రకాష్,డాక్టర్ సునీత, ఏ స్వరూపారాణి, లత, మృదుల, గోపి, సమత, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి భీమా చెల్లింపు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారుడు సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామానికి చెందిన రాజ్ కు మార్ ఇటీవల జ్వరంతో మరణించడం తో ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బ్యాంకు చెక్ ను కంపెనీ ఎస్బిఐ లైఫ్ డివిజన్ మేనేజర్ మూల అనిల్ , టెరిటరీ మేనేజర్ భారతం రాజేష్ కుమార్ లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్బిఐలైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రాజు కుమార్ రెండు సంవత్సరాల కిందట స్మార్ట్ స్కాలర్ ప్లాన్ లో ఆరు నెలలు ఒక్కసారి రూ. 25000 వేల చొప్పున చెల్లించి పాలసీ తీసుకున్నారని తెలిపారు. ఆయనకు జ్వరం రావడంతో మరణించారని, ఆయన భార్య కు 5 లక్షల భీమా చెక్ ను అందజేశామని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి చెల్లించాల్సి న ప్రీమియం ను ఎస్బిఐ లైఫ్ కంపెనీ కడుతుందని, మెచ్యూరిటీ యధావిధిగా మళ్లీ కంపెనీ రూ. 15 లక్షల వరకు చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక సలహాదారులు సల్ల లక్ష్మణ్ దరూర్, బిల్లా స్వామి భీమరం తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా గోదా దేవి ప్రాణ ప్రతిష్ట, ప్రత్యేక పూజలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు పూజలు హోమం అన్న ప్రసాదం వితరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధనుర్మాసంను పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని పూరనిపేట లో గల ఓం శ్రీ శివ పంచయత్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు ఆరుట్ల పూర్ణచంద్రాచార్యులు చే నూతన గోదాదేవి , దక్షిణావృత శంక చక్రాన్ని తీసుకువచ్చి పూజ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు దీనితో పాటుగా ధనుర్మాసం ఉస్తావాలు కూడా ప్రారంభించారు తదుపరి హోమం నిర్వహించారు పిదప తీర్థప్రసాదాలు ఇచ్చారు పూజాధి కార్యక్రమంల అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమలు అన్ని ఆలయ సేవకుల ఆధ్వర్యంలో నిర్వహించారు

# పశువైద్య సేవల పట్ల శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మెట్ పల్లి/కోరుట్ల, ప్రభాతవార్త:



పశువైద్య సేవల పట్ల పశుసంవర్ధక శాఖ సిబ్బంది శ్రద్ధ వహించాలని, మూగ జీవాల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మెట్ పల్లి మండలం లోని చౌలమద్ది గ్రామంలో ప్రాథమిక పశువైద్య కేంద్రం, కోరుట్ల పశువైద్యశాల ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా చౌలమద్ది ప్రాథమిక పశువైద్య కేంద్రంలో జరుగుతున్న పశువైద్య సేవలు గురించి ఆరా తీయడం జరిగింది. అలాగే పశువైద్య కేంద్రంలో రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ పశు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉన్న అన్ని వసతుల గురించి పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా వ్యాక్సిన్ స్టోరేజ్ మందుల యొక్క స్టోరేజ్ ని సందర్శించడం జరిగింది. మందుల యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం శాఖా పరంగా జరుగుతున్న అఖిలభారత పశుగణన మండలంలో ఏ విధంగా సాగుతుందో తెలుసుకొని ఆన్లైన్లో పరిశీలించడం జరిగింది . ప్రతి గ్రామంలో కచ్చితంగా పశుగణన చేయాలని చెబుతూ, దాన్ని త్వరితగతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కింద చేపట్టిన పలు టీకాల వివరాలను రిజిస్టర్ లో మాత్రమే కాకుండా ఆన్లైన్లో నమోదు గురించి వెరిఫై చేయడం జరిగింది. తదనంతరం పశువైద్య సేవలు మరింత పెంచాలని కృత్రిమ గర్భోత్పత్తి ప ట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మేలు జాతి అభివృద్ధి జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని సందర్శించి.. ప్రాథమిక పశువైద్య కేంద్రం మొదటి అంతస్తులో ఉండడంవల్ల పశుపోషకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పూర్తి ఏర్పాట్లు చేయాలని తాహసిల్దార్, పట్టణ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. అలాగే కోరుట్ల మండల పశువైద్యాధికారిని కూడా తహసీల్దార్ తో కలిసి కోరుట్ల పట్టణంలో తాత్కాలిక నిర్వహణకు అనువైన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్,కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు జీవాకర్, శ్రీనివాస్,తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రామకృష్ణ, మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా, డాక్టర్ సంతోష్,ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ ఉమేష్, పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మెట్ పల్లి, ప్రభాతవార్త :



గ్రామాల్లో, పల్లె ప్రకృతి వనంలో పచ్చదనం, పరిశుభ్రతకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పల్లె ప్రకృతి వనా న్ని, వైకుంఠధామంను జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పల్లె పకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని ,వివిధ పండ్ల మొక్కలను , పూల మొక్కలను పెంచాలని సూచించారు. వైకుంఠధామం లో తిరుగుతూ.. ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, స్నానాల గదులు శుభ్రపరచాలని ఎంపీడీవో , ఎంపీఓ లను ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, ఇంచార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ ఉమేష్ సంబంధిత అధికారులు పాల్గొ న్నారు.

## అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రభాతవార్త మల్లాపూర్:

మల్లాపూర్ మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ యూత్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా పూలేరి రాము,ఉపాధ్యక్షులుగా నల్ల లక్పతి,ప్రధాన కార్యదర్శిగా భూరం వంశీ, కోశాధికారిగా పెద్దిరెడ్డి లక్ష్మణ్, రైటర్ గా ఆకుతోట నర్సయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పులేరి రాము తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రమేష్, మాట్ల సోమయ్య,నల్ల రాజేశ్వర్, రామ నవీన్, మాట్ల శ్రీనివాస్,ఎర్ర రాజు,ఎర్ర భూమయ్య, ఆకుతోట చంద్రయ్య, మేకల సతీష్,సింగారపు అశోక్,కొంపెల్లి రాకేష్, కొంపెల్లి రాజు, దామెర నర్సయ్య,రామ లక్ష్మణ్, తేలు రాజేష్, ఆకుతోట రంజిత్ , అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న నగదు రూ.3 లక్షలు అప్పగింత

మెట్ పల్లి, ప్రభాతవార్త:



డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తికి..డబ్బులు దొరికిన వ్యక్తి నిజాయితీగా డబ్బులు పోలీసుల ద్వారా తిరిగి ఇచ్చిన సంఘటన సమాజానికి ఆదర్శంగా నిలిచింది. మెట్పల్లి పట్టణంలోని మార్కెట్ రోడ్డులో ఈ నెల 7 న రూ. మూడు లక్షల రూపాయలు రోడ్డుపై పడి ఉండగా.. దుకాణం యజమానులు సామ మారుతి, కంభంపాటి కిరణ్ లు అట్టి డబ్బును మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి కి అప్పగించారు.అనంతరం, ఈ విషయం పత్రికలలో రాగా.. ప్రకటన చూసిన బాధితుడు పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారి హఫీజ్ వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి, తన కూరగాయల వ్యాపారం కోసం కోరుట్లకు చెందిన ఎండి మోహిజ్ వద్ద నుండి తీసుకున్న మూడు లక్షల రూపాయలు మార్కెట్ రోడ్డులో పోయినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో, హఫీజ్ తన బ్యాగ్ నుండి డబ్బులు పడిపోయినట్లు ధ్రువికరించుకొని, సి ఐ నిరంజన్ రెడ్డి పోయిన డబ్బును హఫీజ్‌కు తిరిగి బుధవారం అప్పగించారు.ఈ సంఘటన సమాజంలో విశ్వసనీయత , మానవత్వం ఇంకా ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసింది.షాప్ యజమానులైన సామ మారుతి నిజాయితీకి, మెట్పల్లి పోలీసుల సమర్థతకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.

## ద్విశత పేరిణి నృత్యోత్సవంకు కలెక్టర్‌కు ఆహ్వానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



భరత ముని జయంతి సందర్భంగా 2 ఫిబ్ర వరి 2025 తేదీన నిర్వహించే ద్విశత పేరిణి నృత్యో త్సవం మహా బృంద నాట్యం 200 మంది విద్యార్థులతో చేయ బోయే మహా బృంద నాట్యం కార్యక్రమం యొక్క బ్రోచర్ని బుధవారం మీనాక్షి నృత్య కళానిలయం వారు జగిత్యాల జిల్లా లోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి .సత్యప్రసాద్ మరియు అడిషనల్ కలెక్టర్ డీస్.లత కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం మెట్పెల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో ఫిబ్రవరి రెండో తేదీన నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమా నికి కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. ఈ ఆవిష్కరణలో మీనాక్షి నృత్య కళా నిలయం సంస్థ నిర్వాహకులు నాట్య గురువు నవరస నాట్య మయూరి టి.శ్రీవాణి గౌరవ అధ్యక్షులు గుర్రాల గంగాధర్ , అందే మారుతి బాపూజీ ,నునుగొండ నరేందర్ జయలక్ష్మి గార్ల తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

ప్రభాతవార్త మల్లాపూర్ :



బుధవారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం గురు స్వామి సొడల వినోద్ ఆధ్వర్యం లో కొత్తదామ్ రాజ్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు గ్రామస్తుల సహకారంతో సామూహికంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. గురు స్వాములు, కన్నె స్వాములు స్వామివారికి ఎంతో వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామం అంత మారుమోగింది. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణ భక్తి గీతాలు, భక్తి భజనలు ఆలపించారు.చందుర్తి కళాబృందం, విద్యార్థినుల నృత్యాలతో పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కాటి టిపల్లి ఆదిరెడ్డి,రుత్త నారాయణ, బట్టు రవి, సింగిరెడ్డి రామిరెడ్డి, బద్దం శ్రీనివాస్, బెజ్జారపు సంతోష్, కన్నె స్వాములు కాటిపెల్లి వినోద్, గడ్డం నవీన్, క్యాతం రమేష్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## మల్లాపూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల నూతన ఎస్సైగా ఇటీవలే పదవీ బాధ్యతలు చేపట్టిన కే రాజు గారిని కలిసిన మల్లపూర్ కాంగ్రెస్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు సాల్వతో బుధవారం సన్మానం చేశారు, బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు అడ్వొకేట్ శ్రీ కొమిరెడ్డి కారమ్ చెందు ఓ బి సి సెల్ రాష్ట్ర నాయకులు శ్రీ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలో లా అండ్ ఆర్డర్ కు పూర్తిగా సహకరిస్తూ ప్రజల కోసం ప్రతి వ్యవస్థ పని చేస్తుందని. మల్లాపూర్ మండలంలో ప్రజల ఆత్మగౌరవం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కాటుకం గంగారెడ్డి యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు జావిడి రాజారెడ్డి నూతన ఎస్సై గారికి సాలువ కప్పి సన్మానం చేశారు మాజీ ఉప అధ్యక్షుడు తెలు నరేష్ ఎస్సై బుక్కులు ప్రింటర్ పేపర్ అందజేశారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మారుతి ఎస్ఐ సాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శ్రీనివాస్ ఎర్ర గంగ రెడ్డి శివరాత్రి నర్సయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు మినుగు నరేష్ ఆకుతోట లోకేష్ అరిగడ్డి సురేష్ పల్లపు శేఖర్ సురేష్ బొల్లారం రమేష్ కొమ్ము ప్రభాకర్ వర్ధన్ నవీన్ పల్లపు ప్రవీణ్ పలుగొన్నారు.

## బస్ డిపో సందర్శన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోస్ షా ఖాన్ బుధవారం సిరిసిల్ల డిపోను సందర్శించారు. కరీంనగర్ ఈడి తో పాటు రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ ఆర్ఎం(ఓ) భూపతి రెడ్డి, డిప్యూటీఆర్(ఎం) కూడా సందర్శించారు. డిపో మేనేజర్ ఏ. ప్రకాష్ రావు ని రూట్ బస్సుల వివరములు అడిగి తెలుసుకున్నారు. మాహాలక్ష్మి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, వివిధ గ్రామాలకు బస్సుల సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, ఆఫీస్ సూపర్‌వైజర్లు, గ్యారేజ్ సూపర్‌వైజర్లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారము గంభీరావుపేట మండలం కొత్తపల్లి, లింగన్నపేట, మల్లారెడ్డిపేట, మల్లు పల్లి, గోరంటాల గ్రామాలలో 12 అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో విద్యా వ్యవస్థను పూర్తి నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. పదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపు 11 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వము అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాలతో పాటు రాజేశ్వర్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ నిధుల ద్వారా రూ. 18 లక్షలు, ముచ్చర్ల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి రూ. 20 లక్షలు, లింగన్నపేట హెల్త్ సెంటర్ కు రూ. 20 లక్షలు, మల్లారెడ్డిపేట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 8.5 లక్షల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్య. పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్, ఎంపీడీవో రాజేందర్, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్. సిడిపిఓ ఉమారాణి, సూపర్వైజర్ రేణుక, ఏఎంసీ డైరెక్టర్లు రాజం, అజాం, రాజనర్సు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగి స్వామి, నాయకులు రాజు గౌడ్, గౌరీ శంకర్, అజ్మీర భాస్కర్, లచ్చయ్య, శ్రీనివాస్, మెడ భాస్కర్, జంగం రాజు లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆశాలకు రూ.18000 వేతనం అందించాలి

**ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఆశాలకు 18000 వేతనం అందించాలని ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాత ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుంది. సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద బస్సు జాద బృందానికి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు స్వాగతం పలికారు అనంతరం సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా పద్మశాలి కళ్యాణ భవనం వరకు పెద్ద ఎత్తున బతుకమ్మ బోనాలతో ఆశ వర్కర్లు ర్యాలీగా తరలి వెళ్లారు అనంతరం పద్మశాలి కళ్యాణ భవనంలో బహిరంగ సభ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆశలకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్డ్ వేతనం 18000 అందించాలన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 15 నుంచి 31 వరకు బస్సు జాత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్ పనిచేస్తున్నారు కానీ ప్రభుత్వం ఆశలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు అడుగుతున్న రూ.18000 ఫిక్స్డ్ వేతనం మాత్రం నిర్ణయించడం లేదని మండిపడ్డారు. కరోనా సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశా వర్కర్ల సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశా వర్కర్ల సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా వర్కర్లను గ్లోబల్ హెల్త్ లీడర్లుగా ప్రకటించిందని కానీ ప్రభుత్వం ఆశ వర్కర్ల శ్రమను గుర్తించడం లేదని పారితోషకం లేని అనేక పనులను ఆశలతో రాష్ట్ర ప్రభుత్వం చేపిస్తున్నదన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , జిల్లా కార్యదర్శి కోడం రమణ , జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్ , శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సూరం పద్మ సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ అన్నల్దాస్ గణేష్ , ఎలిగేటి రాజశేఖర్ , గురజాల శ్రీధర్ , ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు భారతి , యూనియన్ కార్యదర్శి జయశీల సిఐటియు నాయకులు బిక్షపతి , లక్ష్మణ్ , సంపత్ , పోచమల్లు పాల్గొన్నారు

# బిసి రాజ్యాధికార సమితి కార్యవర్గ సభ్యులుగా యెల్లె బాబురావు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర బిసి రాజ్యాధికార సమితి కార్యవర్గ సభ్యులుగా యల్లే బాబురావు ను నియమించారు. హైదరాబాద్ లోని కేంద్ర బిసి రాజ్యాధికార సమితి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ గారి సమక్షంలో పలువురు బీసీ నాయకులు బుధవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులుగా బాబురావును నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి కార్యవర్గ సభ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్, మేర్గు నాగభూషణం, రాష్ట్ర నాయకులు యెల్లె బాలకృష్ణ లు పాల్గొన్నారు. చేరిన వారిలో మండలానికి చెందిన బీసీ నాయకులు యెల్లె బాబురావు, యెల్లె దేవేందర్, యెల్లె గంగారాం, మేర్గు రమేష్, శ్రీగాధ గణేష్, యెల్లె దేవేందర్, సామలేటి రాజేందర్ లు బీసీ రాజ్యాధికార సమితి లో చేరారు. వీరందరికి అధ్యక్షులు దాసు సురేష్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం కొమురయ్యకు ఘన నివాళులర్పించిన మండల నాయకులు

కొత్తగూడ డిసెంబర్ 18 ప్రభాత వార్త :



మండలంలోని కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లం ఐలయ్య వారి తండ్రి బోల్లం కొమురయ్య అనారోగ్యంతో కాలం చెందారు వారి మరణ వార్త తెలియగానే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కోనాపూర్ లో కొమురయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసి కందిమల్ల మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటీ పులుసం పుష్పలత శ్రీనివాస్, ఎక్స్ ఎంపీపీ బానోత్ విజయ, జిల్లా ప్రధానకార్యదర్శి రూప్సింగ్, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, మండల నాయకులు కర్ర జనార్ధన్ రెడ్డి, రాజం సారంగం సీనియర్ నాయకులు, కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ ఎక్స్, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బోయినేని ప్రశాంత్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు, కుంజ బిక్షపతి మాజీ సర్పంచ్, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కార్యదర్శి, వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ కార్యదర్శి, మూడిక సంతోష్ మండల నాయకులు, కత్తుల వెంకన్న సాదిరెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు, సంజీవరెడ్డి, సుభాష్ రెడ్డి, ఎడేల్లి సంజీవరెడ్డి, ముదురు నరసింహస్వామి, శిరబోయిన కళ్యాణ్, గ్రామ కమిటీ కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు.




# పరిశ్రమల పథకాలపై అవగాహన సదస్సు

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 18, ప్రభాతవార్త ః




కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ సంస్థ ఆద్వర్యంలో పరిశ్రమలకు సంబందించిన వివిద పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బుదవారం సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్ క్లాత్ మానూఫ్యాక్చర్ అసోసియేషన్ అద్యక్షుడు అన్నల్దాస్ అనిల్ కుమార్ ఆద్వర్యంలో పార్క్లో సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎంఎస్ఎంఈ సంస్థ ఎడి శివరాం ప్రసాద్ టెక్స్టైల్ పార్క్ యజమానులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పార్క్ అడ్మినిస్ట్రేటర్ ఎం సాగర్, డిఓ మోయినోద్దిన్, యజమానులు కళ్యాడపు సుభాష్, యెల్లె లక్ష్మినారాయణ, కట్టెకోల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నందున ప్రజలు తమకు వచ్చే ఫోన్కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని గూడూరు ఎస్ఐ గిరిధర్రెడ్డి సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి తాము పోలీస్ అధికారులమని చెపితే నమ్మి మోసపోవద్దన్నారు. ఇటీవల పోలీసులమని చెప్పి మాయమాటలతో కొంతమంది వద్ద ఫోన్పేల ద్వారా డబ్బులు కాజేసారన్నారు. ఇలాంటి కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉంటూ పక్కవారికి కూడా ఈ వ్యవహారాలపై అవగాహన కలిగించాలన్నారు. ఒకవేళ ఈ తరహా ఫోన్ కాల్స్ వస్తే వెంటనే కాల్ కట్ చేసి సమీప పోలీస్స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని, సంబంధిత ఫోన్ నంబర్ వివరాలు అందజేయాలని ఎస్ఐ కోరారు.

# ఎస్ఎస్సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

కేసముద్రం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

స్థానిక జెడ్పీహైస్కూల్కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు దాత తోడేటి వెంకన్న ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈమేరకు బుధవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రవీందర్రెడ్డి చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ను విద్యార్థులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఎస్ఎస్సి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి లిటిల్ టీచర్ కాన్సెప్ట్ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పురోభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైస శ్రీనివాస్, హెచ్ఎం బి రాజు, జిల్లా సైన్స్ అధికారి బి అప్పారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల కమిటీ ఎన్నిక

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 18

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ గారి ఆదేశా లతో, వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో రాయపర్తి మండల పరిధిలో గల 18 గ్రామాల ముదిరాజుల కుల పెద్దల సమక్షంలో మండల కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోబడినది, ముద్ర బోయిన వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులుగా కనుకుంట్ల లక్ష్మీనారాయణ మండల ప్రధాన కార్యదర్శిగా షాపురం సాయిలు ఉపాధ్యక్షులుగా కాగిత వెంకన్న ఉపాధ్యక్షులుగా కనుకుంట్ల యాకయ్య అలాగే మండల యువత అధ్య క్షులుగా నరసింహుల రమేష్ ప్రధాన కార్యదర్శిగా బాద సుధాకర్ గార్లను నియమించినైనది. కార్యక్రమంలో జిల్లా నాయకులు పొన్నంమొగిలి ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సోమయ్య ముదిరాజ్ చీఫ్ ప్రమోటర్ నీరటి సదానందం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్చంద్ ముదిరాజ్ వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయనైనది.

# తుంగూర్ గ్రామపంచాయతీ లో గందరగోళం

**రికార్డుల భద్రత పైన సందేహం..?**
**రికార్డులన్నీ చిందర వందరగా..ముల్లెలుగట్టి మూలకు పడేసిన వైనం..!**
**గ్రామపంచాయతీ రికార్డులన్నీ భద్రమేనా ..?**
**రికార్డులన్నీ తనిఖీ చేసి భద్రపరచాలని కోరుతున్న తుంగూరు గ్రామ ప్రజలు..**



బీర్పూర్. ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని గ్రామపంచాయతీ గ్రామాలలో అతిపెద్ద గ్రామపంచాయతీ తుంగూరు పేరుకే మేజర్ గ్రామపంచాయతీ కానీ గ్రామపంచాయతీ భవనమే లేని గ్రామం తుంగూరు. అందులో గ్రామ ప్రజల రికార్డులన్నీ మూల్లెలు కట్టి మూలకు పడేసిన వైనం గా కనిపిస్తున్న దృశ్యం . తమ గ్రామ రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయా అనే సందేహం తుంగూరు గ్రామ ప్రజల మదిలో తొలుస్తూ ఎవరికి చెప్పాలో ఎవరిని అడగాలో తెలియక గ్రామం లో ప్రజలు, యువకులు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే తుంగూరు గ్రామపంచాయతీ పక్కా భవనాన్ని శిథిలావస్థకు చేయడంతో సంవత్సరం క్రితం దానిని కూల్చివేసి కొత్త భావన నిర్మాణం చేయాలని ఆలోచన చేశారు కానీ పాఠశాలకు దగ్గరగా ఉండటంతో గ్రామ ప్రజల అభ్యంతరం తెలుపటంతో గ్రామపంచాయతీ నిర్మాణం అక్కడితో ఆగిపోయింది. టెంపరరీ భవనంలో గ్రామపంచాయతీ నిర్వహణ దాదాపుగా పక్క గ్రామపంచాయతీ కూల్చివేసి సంవత్సరం గడుస్తోంది పక్క భవన నిర్మాణం గురించి ఇంకా ఎక్కడైనా గ్రామపంచాయతీ నిర్మాణం చేయాలని ఏ అధికారులు గానీ ఎవరు గానీ ఆలోచన చేయకపోవడం వలన అంగన్వాడి కోసం నిర్మించిన భవనంలోనే గ్రామపంచాయతీ కార్యాలయనిర్వహణ చేస్తున్నారు.. గ్రామ రికార్డులను ముల్లె కట్టి మూలకు పెట్టి ఉంచిన వైనం. .గ్రామపంచాయతీ రికార్డులని చిందరవందరగా పడి ఉన్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. చాలా సంవత్సరాలుగా ఉన్న రికార్డులన్నీ ముల్లెలుగా కట్టి చిందరవందరుగా రూమ్ లో ఒక మూలనపడేసి ఉండటం వలన గ్రామ పంచాయతీ కార్యాలయం ఒక చెత్త కుప్ప మాదిరిగా దర్శనమిస్తుంది. అధికారి కూర్చుండే కూర్చి తప్ప ఆఫీస్ నిర్వహణ గది అంతా ఒక చెత్త కుప్ప మాదిరిగా దర్శనమిస్తుంది. గ్రామపంచాయతీ రికార్డులు భద్రమేన..? ఒకవైపు పక్క గ్రామ పంచాయతీ భవనం లేకపోవడం వలన మరోవైపు టెంపరరీ గదిలో నిర్వహణ చేస్తుండటం వలన రికార్డులన్నీ మూలకట్టి మూలకు వేసినట్టు కనిపించడం వలన తమ గ్రామానికి చెందిన రికార్డులన్నీ గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న గ్రామ రికార్డులన్నీ అసలు భద్రంగా ఉన్నాయా..? లేక అలా మూలన పడే వేయటం వలన ఏమైనా చెదలు పట్టి పురుగు పట్టిన వైనం గా రికార్డు లేకుండా అయిపోతున్నాయా..? రికార్డుల పట్ల అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అసలు తమ గ్రామ రికార్డులు భద్రంగా ఉన్నాయో లేవో అని సందేహంతో తుంగూరు గ్రామ ప్రజలు, యువకులు చర్చించుకుంటు న్నారు. విరిగిన అల్మారా రాక్స్ లేని కార్యాల యం.. గ్రామపంచాయతీ గదిలో రికార్డులు పెట్టడానికి ఉంచే అల్మారా పూర్తిగా చీకు బట్టి విరిగిపోయి ఒకపక్క వంగి ఉంది. మరోవైపు రికార్డులను కుప్పగా పోసి ఉన్నాయి. కనీసం రికార్డులు పెట్టడానికి రాక్స్ కూడా పెట్టుకోలేని దుస్థితిలో ఇంత పెద్ద మేజర్ గ్రామపంచాయతీ ఉన్నదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ నిధులు ఏమవుతున్నాయి..? మండలంలోని అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ గ్రామ పంచాయతీకి వచ్చే ఇంటి పన్ను తదితర పన్నుల ద్వారా మరియు ప్రభుత్వం నుంచి వచ్చే ఫండ్స్ ద్వారా చాలా పెద్ద మొత్తంలో నిధి సమకూరుతున్నప్పడికి గ్రామపంచాయతీ గదిలో కనీసం నిధుల నుండి ఖర్చు చేసి రాక్స్ కూడా కొని రికార్డులను భద్రంగా ఉంచకపోవడం ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గ్రామపంచాయతీ దుస్థితి గురించి స్థానిక కార్యదర్శి మల్లికార్జున్ ని వివరణ కోరగా తను వచ్చి సంవత్సరం అవుతుందని వచ్చినప్పటి నుండి అరకొర వసతులతో ఉన్నామని ఈ గ్రామ సమస్యను ఎవరికి చెప్తే పరిష్కారం దొరుకుతుందో తెలియట్లేదని పక్కా గ్రామపంచాయతీ నిర్మాణం చేపట్టకపోతే చాలా ఇబ్బందికరమని సాధ్యమైనంతవరకు తన సొంతగా ఖర్చు పెట్టుకుంటూ కూడా గ్రామపంచాయతీలో మార్పులు చేస్తున్ననని తెలిపారు. గ్రామపంచాయతీ కోసం గ్రామ ప్రజలు , యువకులు నాయకులు అధికారులు ఈ విషయమే దృష్టి కేంద్రీకరించి సాధ్యమైనంత తొందరగా గ్రామపంచాయతీ పక్క భవన నిర్మాణం చేపడితే గ్రామానికి అందరికీ బాగుంటుందని తెలిపారు. రికార్డుల తనిఖీ చేసి సందేహాలు నివృత్తి చేయాలి.. టెంపరరీ గ్రామపంచాయతీలో ఉన్న రికార్డులని మండల పంచాయతీ అధికారులు జిల్లా పంచాయతీ అధికారులు తనిఖీ చేసి రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయా లేవ అని చూసి వాటికి ప్రత్యేక రాక్స్ ఏర్పాటు చేసి తాత్కాలిక గదిలోనైనా భద్రంగా ఏర్పాటు చేసి ప్రజలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయాలని రికార్డులని భద్రంగా ఉన్నాయ లేవ అనే ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని తుంగూరు గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా గ్రామస్థాయి, మండల స్థాయి ఆటలు నిర్వహించగా, బుధవారం జిల్లా స్థాయి పోటీల కార్యక్రమాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వాలీ బాల్ కలెక్టర్, ఎస్పీ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకు వచ్చి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, జిల్లా యువజన అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య ఎస్ .జి .ఎఫ్ సెక్రటరీ మరియు ప్రభుత్వ ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# బడి బయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే

## అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : బడి బయట ఉన్న విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల జిల్లా విద్యాశాఖ , కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ , పోలీసు శాఖలతో అదనపు కలెక్టర్ బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైరహాజరు అయిన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా ( ఓ ఎస్ సీ ) గుర్తించాలని తెలిపారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని సూచించారు. విద్యార్థులు బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థులందరినీ పాఠశాలలు ఆకర్షించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము బడిబాటి విద్యార్థుల గుర్తింపుకు సర్వే నిర్వహిస్తారని, అది డిసెంబర్, జనవరి నెలల్లో నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు సంబంధిత ఆవాసములో ఉండే తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, యువజన సంఘాలు, భాగస్వాములు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కూడా వీరికి సహకరించాలని ఆదేశించారు. సర్వే చేపట్టే విధానం, దానికి అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమావేశంలో ఇతర అధికారులకు తెలియజేశారు. ఇటుక బట్టి ప్రాంతాలను, పని ఆవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు. గత ఏడాది దాదాపు 420 మంది గుర్తించి సమీప స్కూళ్లు, వర్క్ సైట్ స్కూల్ లలో చేర్పించామని వివరించారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్ గౌడ్‌ను పరామర్శించిన జిల్లా గౌడ నేతలు



మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ సింగల్ విండో వైస్ చేర్మెన్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తల్లీ శాంతమ్మ సంవత్సరికం కార్యక్రమం బుధవారం తన స్వగ్రామమైన గంగిపల్లిలో నిర్వహించారు. పంజాల శ్రీనివాస్ గౌడ్, సంపత్ గౌడ్, కుటుంబ సభ్యులను జిల్లా గౌడ్ నేతలు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్,తిమ్మాపూర్ మండలం గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షులు గోపాగోని నవీన్ గౌడ్, బుడిగే అంజయ్య గౌడ్, రావుల మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

# నేడు మానకొండూర్ లో విద్యుత్ వినియోగదారుల సధస్సు

మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూర్ మండల కేంద్రంలోని అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో నేడు గురువారం విద్యుత్ వినియోగదారుల సధస్సు ఏర్పాటు చేసినట్లు టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ ఎన్.వి వేణుగోపాల చారీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సధస్సులో విద్యుత్ పునరుద్ధరణ. కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్దీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10గం.30నిమిషాలను నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్.వి ఛైర్పర్సన్ వేణుగోపాల చారీ, మెంబర్ టెక్నికల్ కే. రమేష్,. మెంబర్ ఫైనాన్స్ చరణ్ దాస్ ఎం . రామ రావు కోరారు.

# అసైన్డ్ భూమి వివాదం ఇద్దరిపై కేసు నమోదు

చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామ శివారులో బుధవారం రోజున అసైన్డ్ భూమి విషయంలో ఇదే గ్రామానికి చెందిన అలువాల శంకర్, జేరుపోతుల వెంకటస్వామి అను ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం చెలరేగింది. భూసంబంధిత హక్కులపై వచ్చిన అభిప్రాయభేధాల కారణంగా ఇరు వర్గాలు పరస్పరం గొడవకు దిగినట్లు, ఒకరిపై ఒకరు దాడి జరిగినట్లు, ఇరువురికి గాయాలు అవడంతో అస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు సమాచారం. భూవివాదం తీవ్రతరమవడంతో ఇరు వర్గాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి, వారి ఫిర్యాదుల మేరకు ఎస్ఐ బండి రాజేష్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకాలు

## కలెక్టర్ బి.సత్యప్రసాద్



జగిత్యాలటౌన్ ప్రభాతవార్త డిసెంబరు 18: సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను,వృద్దుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికలను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకుబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,ఎం.డి.జబ్బార్,ఎం.డి.ఇక్బాల్,దిండిగాల విఠల్,తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ పమేలా సత్పతి

## బాల్య వివాహాల నిర్మూలనకు

# కృషి చెయ్యాలి

కరీంనగర్,ప్రభాతవార్త: "బాల్య వివాహ్ ముక్త్ భారత్" అవగాహన ముగింపు కార్యక్రమం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన అధికారులతో బుధవా రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే కుటుంబ సభ్యులపై, వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఈ సంవత్సరం అధికారులు నిలిపివేసిన 15 బాల్య వివాహాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఖబాల్య వివాహ రహిత భారతదేశం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు, ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు.బాల్ వివాహ్ ముక్త్ భారత్ కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, అధికార యంత్రాంగం కలసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు.చైతన్యంతోనే ఈ బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమన్నారు. బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని అభిప్రాయపడ్డారు.బాల్య వివాహాల నిర్మూలనకు ఇదివరకే ఉన్న విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి)లను బలోపేతం చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ కమ్యూనిటీల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ చట్ట ప్రకారం తీసుకునే చర్యలను గురించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, డిసిపిఓ పర్వీన్, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.




## 37వ సారి రక్త దానం



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వివేకా నంద డిగ్రీ పి.జి. కళాశాల కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఆపదలో 37 వ సారి రక్త దానంతో ఆదుకున్నాడని ఆసరా ఫౌండేషన్ సెక్రటరీ జి. తిరుపతి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. కామారెడ్డి జిల్లా మాచిరెడ్డి మండలం సోమర్ పేట్ గ్రామానికి చెందిన సర్మన్ బదావత్ (65) గుండె కు ఆపరేషన్ నిమిత్తం స్థానిక అపోలో రీచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపదలో అరుదైన "ఓ" నెగటివ్ రక్తం అవసరం కాగా ఆసరా రాపోలు గోపికృష్ణ వెంటనే స్పందించి 37 వ సారి రక్తదానంతో ఆదుకున్నాడని చెప్పారు. రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన డాక్టర్ గోపి కృష్ణను వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్,ఆసరా ఫౌండేషన్ సభ్యుడు సతీశ్ కుమార్,మహేష్, తిరుపతి,రవి చందర్, నిఖిల్ ,తదితరులు అభినందించారు.



## హ్యాండ్ బాల్ పోటిల్లో కోరా విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:ఈ నెల 17 వ తేధీన అకాడమిక్ హైట్స్ పాఠశాలలో సి. ఎం కప్ హ్యాండ్ బాల్ పోటీలను నిర్వహించారు. అందులో బాగంగా కరీంనగర్ కోరా పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి బాలికల విభాగంలో జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటిల్లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్ రెడ్డిలు మొదటి బహుమతిని సాధించిన బాలికలను శాలువా, మెమొంటోలతో బుధవారం సత్కరించారు. శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి దుర్గరాజును, ప్రోత్సాహాన్ని అందించిన తల్లితండ్రులని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడ చిచ్చరపిడుగుల్లా విజృంబించారనీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులని, పోటిలో పాల్గొన్న బాలుర విభాగాన్ని అభినందించారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు పే రివిజన్ అమలు చేయాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: 2022 పే రివిజన్ చేసినప్పుడు రిటైర్ ఉద్యోగులకు న్యాయం జరగలేదని తెలంగాణ విద్యుత్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ అన్నారు...బుధవారం కరీంనగర్ లో తెలంగాణ విద్యుత్ పెన్షనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు మూడు ఇంక్రిమెంట్లు ఇచ్చిన ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు అన్యాయం చేశారని ఆరోపించారు.ఒక్కో ఇంక్రిమెంట్ కు 2.5 శాతం చొప్పున రిటైర్డ్ ఉద్యోగులకు వేతనం పెంచాలి కానీ పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంక్రిమెంట్ తో కలిపి పెన్షన్ అందించాలని కోరారు... ఈ సమావేశంలో విద్యాసాగర్ రావు,అశోక్ కుమార్,100 మంది సభ్యులు పాల్గొన్నారు.



## చదరంగ పోటీల్లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతి



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: కరీంనగర్ సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(సిబియస్ఈ) విద్యార్థులు ఆదివారం రోజున జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలలో ఎనిమిదవ తరగతి నుండి నలుగురు విద్యార్థులు పాల్గొనగా అశ్విత్ వర్మ ,వర్షిత్ లు అద్భుతంగా ఆడి ర్యాంకింగ్ పాయింట్లతో పాటు మూడవ , నాల్గవ స్థానాలు కైవసం చేసుకున్నట్లు స్కూల్ యాజమాన్యం బుధవారం తెలిపారు.స్కూల్ చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులకు ర్యాంకింగ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చదరంగంలో ఎత్తుకుపై ఎత్తు వేసే ఆలోచన శక్తి పెంపొందుతుందన్నారు. విద్యార్థులు చదరంగంపై దృష్టి సాధించాలన్నారు. చెస్ కోచ్ అనూప్ ను,విద్యార్థులను ఆయన అభినందించారు.

## పుస్తక ప్రదర్శన



తిమ్మాపూర్, ప్రభాతవార్త : మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసిలో ఫార్మా మెడ్ ప్రెస్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వాగేశ్వరి విద్యా సంస్థల చైర్మన్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన లో అన్ని విభాగాలకు చెందిన పుస్తకాలను ప్రదర్శించనట్లుగా తెలిపారు.ఫార్మాసి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శన వలన విద్యార్థుల్లో వివిధ రకాల పుస్తకాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులు పఠన సంస్కృతి పెరుగుతుందన్నారు. బి. ఫార్మసి, ఫామ్. డి విద్యార్థులు ఆసక్తిగా తిలకించి కావల్సిన పుస్తకాలు కొనుగోలు చేశారు.ఇందులో 300 కు పైగా పుస్తకాలు ప్రదర్శించారు. 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ లు ప్రకాష్ రెడ్డి, వినోద్, ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ రెడ్డి,జె. రాజ్కుమార్, శ్రవణ్ కుమార్,నవీన్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత విద్యార్థుల విజ్ఞాన యాత్ర

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: విజ్ఞాన యాత్రలో భాగంగా కరీంనగర్ పారమిత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులు వరంగల్ జిల్లాలోని చారిత్ర క ప్రాధాన్యం కలిగిన పాండవుల గుట్టను బుధవారం సందర్శించారు. పాండవులు అజ్ఞాతవాసంలో ఉన్నప్పుడు ఇక్కడ నివసించారని విశ్వసించబడే పాండవుల గుట్ట చరిత్రను తెలుసుకున్నారు.పాండవుల గుట్టలోని రాతి గుహలను, గుహల పై ఉన్న రాతి చిత్రాలను గురించి తెలుసుకున్నారు.గుట్ట చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను తిలకించి ఆనందించారు.అక్కడి నుంచి విద్యార్థులు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన దేవాలయం సందర్శించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన రామప్ప దేవాలయ చరిత్ర, శిల్పకళ వైవిధ్యాన్ని పరిశీలించి, దేవాలయ నిర్మాణంలో ఉపయోగించిన తేలికపాటి ఇటుకలు, శాస్త్రీయ సాంకేతికత గురించి గైడ్ సహాయంతో తెలుసుకున్నారు.ఈ విజ్ఞాన యాత్రపై పాఠశాల చైర్మన్ ఈ ప్రసాదరావు మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన యాత్రల వల్ల విద్యా ర్థుల్లో విజ్ఞానంతో పాటు సృజనత్మకత, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు.



## మాల కులంను.. బిసి కులంలో చేర్చండి..

# ఎస్సి వర్గీకరణ ఏకసభ్య కమీషన్ చైర్మన్‌కు వినతి



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఎస్సి కులంలో నమోదు అయిన మాల కులంను బిసి కులంలో చేర్చాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో ఏకసభ్య కమీషన్ చైర్మన్, మాజీ జడ్జి షామిమ్ అక్తర్‌కు బుధవారం టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రిసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ వినతి పత్రం అందజేసారు. ఈ సందర్బంగా సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 59 షెడ్యూల్ కులాలను వారి వారి సంఖయను బట్టి రిజర్వేషన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుండి తొలగించాలని రాజ్యాంగంలో స్పష్టంగా లికించారని, తెలంగాణ రాష్ట్రంలో మాల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందినందుకు గాను వారిని షెడ్యూల్ ఎస్సి కులం నుండి తొలగించి, బిసి కులంలో చేర్చాలని ఎస్సి రిజర్వేషన్ అమలుకై ఏకసభ్య కమీషన్ చైర్మన్ రిటైర్డ్ జడ్జి షమీమ్ అక్తర్‌కు ఒక నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. మాల కులస్తులు తెలంగాణ రాష్ట్రంలో వాళ్ల సంఖ్య తక్కువ ఉన్న కూడా ఉద్యోగపరంగా, ఆర్థికపరంగా, రాజకీయ పరంగా, మాదిగ కులస్తులను అణిచివేస్తూ, మాదిగ కులస్తుల హక్కులను అనేక కుట్రలతో దోపిడి చేస్తున్నారన్నారు. మాల కులస్తులు గత ఎన్నో ఏళ్లుగా ప్రతి కమీషన్‌కు అడ్డుపడుతూ చివరికి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కూడా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎస్సి కులంలో 59 కులాలకు సంబంధించిన ప్రతి చిన్న కులానికి న్యాయం జరగాలని, ఎవరి వాట వారికి దక్కాలని అందుకే ఎ.బి.సి.డి. వర్గీకరణ జరగాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఇంచారి తిప్పారపు సంపత్ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కదిరే రమేష్, తునికి సంపత్, ఎర్ర ఆదిత్య, అనిల్, జీడి సదానందంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పర్లపల్లి నాగరాజును అభినందించిన ఎమ్మెల్యే కవ్వంపలి



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజును మానకొండూర్ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. యువకుల సమస్యలు తెలుసుకుని, పరిష్కారం దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యనారయణ నాగరాజుకు సూచించారు. ఈ సందర్బంగా నూతనంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం, మొట్ట మొదటిసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే సత్యనారయణ కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. యువకుల సమస్యలపై దృష్టి సారించి, వాటిని పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానని, ఈ ఎన్నిక తనకు మరింత బాధ్యతను పెంచిందని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టేకుల శ్రావణ్, చెంచల మణిదీప్, ఆకునూరి అజిత్, అన్వేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పాఠశాలల బస్సులు యాదగిరి శేఖర్ రావు ప్రచారానికి వాడటం సిగ్గు చేటు

**-- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




జమ్మికుంట పట్టణంలో పలు పాఠశాలల బస్సులు యాదగిరి శేఖర్ రావు ప్రచారానికి వాడుతున్నారని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులను ప్రకటించక ముందే యాదగిరి శేఖర్ రావు ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రచారం బడి బస్సులతో మొదలు పెట్టారని, అంతగా ప్రచారం చేసుకోవాలంటే ఏ ఆటోలకో మైకులు పెట్టో, స్టిక్కర్లు వేసి చేసుకోవాలి కానీ ఇలా విద్యార్థులు పోయే బస్సులకు స్టిక్కర్లు వేసి ప్రచారం చేయడం సిగ్గు చేటు అని అన్నారు. ఈ విషయంలో యాదగిరి శేఖర్ రావుకు పట్టభద్రుల అభ్యర్థిగా అర్హత లేదని అన్నారు. ఈ విషయాన్ని చూసి చూడనట్లుగా వ్యహరిస్తున్న విద్యాధికారులు, వెహికిల్ ఇన్స్పెక్టర్, జిల్లా కలెక్టర్ స్పందించి ఆ పాఠశాలల యొక్క బస్సులను సీజ్ చేసి ఆ పాఠశాలల యొక్క గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు, పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.

# పంచాయితీ కార్యదర్శుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండలంలోని పంచాయితీ కార్యదర్శుల సంఘం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపిడిఓ ఎం. శ్రీధర్ తెలిపారు. అధ్యక్షునిగా చల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి కె. నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపల్లి పంచాయితీ కార్యదర్శి ఎం. రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా మామిడాలపల్లి కార్యదర్శి ఆర్. మధుసూదన్, ఉపాధ్యక్షులుగా వీణవంక పంచాయితీ సెక్రటరీ ఎ. యశోద, హిమ్మత్ నగర్ కార్యదర్శి టి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా ఇప్పలపల్లి పంచాయితీ కార్యదర్శి బి. రవి, ఎలబాక పంచాయితీ కార్యదర్శి కె. ఐలోని, ఘన్మకుల పంచాయితీ కార్యదర్శి ఎల్. కృష్ణ, కోశాధికారిగా సభ్యులుగా దేశాయిపల్లి కార్యదర్శి పి. సందీప్, పోతిరెడ్డిపల్లి కార్యదర్శి పి. సుష్మా, బొంతుపల్లి కార్యదర్శి కె. రజిత, కిష్టంపేట కార్యదర్శి ఎం. రాజు, రామకృష్ణ పూర్ కార్యదర్శి ఎం. శరత్ లను ఎంపిడిఓ, ఎంపిఓ సురేందర్‌ల అధ్యక్షత సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికోబడ్డారు.

# ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేల్పుల రత్నం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: మాదిగ మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా హుజురాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ వేల్పుల రత్నం ను నియమించినట్లు ఎంఐఎఫ్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంఐఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రత్నం నియామకం పట్ల దళిత నాయకులు ఇమ్మడి దయాకర్, రామ్ రాజేశ్వర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# హుజూరాబాద్ వార్త



# వైభవంగా అయ్యప్ప పడిపూజ



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణంలో బుధవారం రాత్రి మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు శ్రీనివాస్ ల గృహం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితులు, పలువురు అయ్యప్ప పడి పూజను సాంప్రదాయ బద్ధంగా శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు.

# బిసి కులంలో మాలలను చేర్చాలని ఎస్సీ కమిషన్ కు వినతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: మాల కులస్తులను బిసిలలో చేర్చాలని కోరుతూ టిపిసిసి డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జీ తిప్పారపు సంపత్ బుధవారం ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జడ్జి షామీమ్ అక్తర్ కి జిల్లా కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా, అభివృద్ధి చెందారని, మాలలు రాష్ట్రంలో సంఖ్య తక్కువ అని, ఉద్యోగపరంగా, ఆర్థికపరంగా, రాజకీయపరంగా మాదిగలను అణచివేస్తూ మాదిగల హక్కులను అనేక కుట్రలతో దోపిడీ చేస్తున్నారని అన్నారు. మాల కులస్తులు గత ఎన్నో ఏళ్లుగా ప్రతి కమిషన్ కు అడ్డుపడుతూ చివరికి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కూడా వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కదిరే రమేష్, తునికి వసంత్, ఎర్ర ఆదిత్య, అనిల్, జీడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# శంభునిపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ శ్రీ శివకేశవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంభునిపల్లి గ్రామంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గుండె బాబు పాల్గొన్నారు. మెడికోవర్ ఆసుపత్రి, శరత్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గుండే బాబు మాట్లాడుతూ..... గ్రామస్తులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలికాలంలో వృద్ధులు, చిన్నారులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ సిహెచ్ రవి, పంచాయతీ కార్యదర్శి సాహితి రెడ్డి, మాజీ సర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన దీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



మున్సిపల్ కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ముందు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుంచి నిరసన దీక్షకు దిగారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, బిఆర్ఎస్ అనుబంధ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మురళీధర్ రావు దీక్షను ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మున్సిపల్ కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఆ హామీలపై ఊసే లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మిగతా హామీలు అమలు చేయాలని, లేకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.నాగమణి, కిషన్ నాయక్, రాధాకృష్ణ, ఈ. రాజమల్లు, శేఖర్, సంతోష్, శోభన్, సారయ్య, స్వరూప, సునీత, శారద, రాణి, అంజయ్య, రూప, పద్మ, లత, రాజేందర్, మల్లమ్మ, రవి, చంద్రయ్య, రాజయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చి హామీలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి పెద్దపల్లి ఆఫీస్ ముందు బుధవారం నిరసన దీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం 26వేలు ఇస్తామని, తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొందని, అధికారంలోకి వచ్చి 12 నెలలు గడుస్తున్నసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లి మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు సంవత్సరం సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వాగ్దానాల అమలుకు చర్యలు తీసుకొని, మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు, పోరాటాలకు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆరెపల్లి చంద్రయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, పెద్దపల్లి మున్సిపాలిటీ నాయకులు బొంకూరి సాగర్, కుక్క అన్వేష్, మద్దెల రాజయ్య, బొంకూరి శంకర్, చింతల మరియా, సలిగంటి సుశీల, కాంపల్లి దేవమ్మ, బడుగు అంజయ్య, సరిగంటి పద్మ తదితరులున్నారు.

## ఉత్తమ గృహాల ఎంపిక, దీపాలంకరణ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్జీ 2 ఏరియాలో ఈ నెల 20న పర్యావరణ హిత ఉత్తమ గృహాల ఎంపిక, దీపాలంకరణ పోటీలను నిర్వహించడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. ఉత్తమ గృహాల ఎంపిక పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 19న గురువారం 5గంటలలోగా ఆర్జీ 2 ఏరియా పర్సనల్ విభాగంలో పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎం.నరేందర్ రెడ్డిని 9392866099 ద్వారా సంప్రదించ చాలని తెలిపారు. అదేవిధంగా యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలకు స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గెలుపొందిన విజేతలకు ఆవిర్భావ వేడుకల్లో జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రదానం ఉంటుందని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు

ఓదెల ప్రభాతవార్త :



ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్సై జి. అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మడక గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు ఎస్సై జి. అశోక్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలో గోమాత పూజ చేసిన పుల్లూరి రాంబాబు దంపతులు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని రాజగోపాలస్వామి మరియు భవాని సహిత మహాలింగేశ్వర స్వామి ఆలయంలో పుల్లూరి రాంబాబు పరమేశ్వరి దంపతులు స్వామి వారి సన్నిధిలో గోమాత పూజతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి ఆవు మరియు దూడ అందజేసినారు అలాగే నాస్పురి రామస్వామి సుగుణ దంపతులు దూడ స్వామివారి పూజ నిమిత్తం అందజేసినారు

## హోటల్ పై సేఫ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఉన్న హోటల్స్ పై పెద్దపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ఆర్ అనూష బుధవారం హోటల్లు మాల్స్ వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోటల్ లో రసాయన పదార్థాలు వినియోగం రంగుల వినియోగం పరిశుభ్రతపై పరిశీలించినట్లు తెలిపారు. తినుబండారాలు సక్రమంగా ఉంచాలని హోటల్స్ లో ఉన్నటువంటి పరికరాలు శుభ్రంగా ఉంచాలని హోటల్ యజమానులకు సూచించారు అపరిశుభ్రంగా ఉన్న హోటల్స్ ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# పెద్దపల్లి వార్త

## ఎఐడిఆర్ఎం 2వ జాతీయ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.




జనవరి 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనున్న ఎఐడిఆర్ఎం 2వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో కరపత్రాలను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం ఆవిష్కరించారు. మోడీ పరిపాలనలో దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, దేశం లోపల మత విద్వేశాలు, గ్రామాల్లో కుల సంఘర్షణలు మినహా బిజెపి దళితులకు చేసిందేమీ లేదని, ఈసమంత మేలు ప్రజలకు జరగలేదని, పైగా దేశ ప్రజలందరికీ గుండె కాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు జరుగుతుండటం ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదమని అన్నారు. గోదావరిఖని ప్రాంత బడుగు, బలహీన వర్గాలు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రల రాజయ్య, తొడుపునూరి రమేష్ కుమార్, శనిగరపు తిరుమల, ఎం.ఎ.గౌస్, గంగారపు ప్రసాద్, జి.చంద్రయ్య, సిరిసిల్ల మల్లేష్ తదితరులున్నారు.

## సింగరేణి ఆవిర్భావ వేడుకల ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న సంస్థ ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జీఎం డి.లలిత్ కుమార్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని, స్టేడియంలో వివిధ కళాకృతులను ఏర్పాటు చేయాలని, సభలో అందరికీ అనుకూలంగా బ్యారికేడ్స్ ఏర్పాటు చేసి సభ వేదికలో ఆకట్టుకునే ప్రత్యేక అలంకరణలు చేయాలని సూచించారు. ఈ సారి జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొననున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్ఓటూజీఎం ఆంజనేయ ప్రసాద్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ డివి.రావు, సివిల్ ఎస్ఇ వరప్రసాద్, కుమారస్వామి, జితేందర్ సింగ్, అధికారులు కర్ణ, బంగారు సారంగపాణి, దినిల్ కుమార్, వీరారెడ్డి తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ పరిధి అల్లూరులో అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బాదె అంజలీ దేవి బుధవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అల్లూరు గ్రామంలో చేపట్టిన శ్మశాన వాటిక, దోబీ ఘాట్, చెరువు కట్టపై గ్రావెల్ రోడ్డు నిర్మాణం పనులకు 15 నుంచి 16లక్షల వరకు నిధులు మంజూరు కాగా, పనులను సింగరేణి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బాదె అంజలీ దేవీ మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామమైన అల్లూరు అభివృద్ధి చేయాలని జీఎంకు ఇచ్చిన వినతుల మేరకు పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

స్పందించని ప్రభుత్వం
ఆందోళనలో కస్తూరిబా విద్యార్థులు
కుంటుపడుతున్న విద్యా బోధన
భవిత సెంటర్ కు తాళం
ప్రభుత్వం స్పందించాలని కోరుతున్న తల్లిదండ్రులు



**చొప్పదండి ప్రభాతవార్త** సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తాత్కాలిక ఉద్యోగులంతా సమ్మె సైరన్ మోగించడంతో గత వారం రోజులుగా విద్యార్థులు ఇటుఅధికారులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు విద్యాశాఖలో సమగ్ర శిక్ష పథకంలో భాగంగా కాంట్రాక్టు పద్ధతిలో పలువురు ఉద్యోగాలను నిర్వహిస్తున్నారు. వారు గత 18 సంవత్సరాల నుండి తాత్కాలిక పద్ధతిన విధులను నిర్వహిస్తున్నారు చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్నామని వారు ఆందోళనకు దిగారు .నేపథ్యంలో ప్రభుత్వానికి రాష్ట్ర సంఘం నుండి ఈ నెల 10 నుండి స్పందించకుంటే సమ్మె చేస్తామని ముందస్తుగా నోటీసును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి అందజేశారు .ప్రభుత్వ నుండి ఎలాంటిస్పందన రాకపోవడంతో డిసెంబర్ 10 నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు సమ్మెచేస్తున్నారు 8 రోజులు గడిచిన రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు జిల్లా స్థాయిలో ఏపీవోలు సిస్టం అనాలసిస్ట్ టెక్నికల్ పర్సన్ ఆపరేటర్స్ డిఎల్ఎంటి మెసెంజర్ మండల స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పాఠశాల స్థాయిలో పార్ట్ టైం ఇన్స్ట్రక్చర్స్ లో భాగంగా ఆర్ట్ పి ఈ టి వర్క్ ఎడ్యుకేషన్ కస్తూరిబా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్లు పీజీ సి ఆర్ టి లు పీఈటీలు స్లిప్పర్స్ స్కావెంజర్స్ వీరంతా గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు జిల్లా కార్యాలయంలోని కలెక్టరేట్ల ముందు తమ నిరసనను తెలియజేస్తూ సమ్మె చేస్తున్నారు ఇదిలా ఉండగా మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో గత వారం రోజులుగా విద్య బోధన కుంటుపడుతుంది పాఠశాలలోని విద్యార్థులు నష్టపోతామని ఆందోళన చెందుతున్నారు మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు ప్రతి రోజు కస్తూరి పాఠశాలను సందర్శించి కొన్ని తరగతులకు విద్యాబోధన చేస్తున్నారు పూర్తి స్థాయిలో విద్యాబోధన చేయడం సాధ్యం కాదు ఈ నేపథ్యంలో తమ విద్యార్థులు నష్టపోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందు తున్నారు ఇది ఇలా ఉండగా మండల స్థాయిలో సిఆర్పిల పాత్ర కీలకంగా ఉంటుంది ప్రతి పాఠశాలకు సంబంధించిన సమాచారాన్ని అటెండెన్స్ మిడ్ డే మిల్స్ తదితర రిపోర్టులను వెంటనే విద్యాశాఖకు అందజేయాల్సి ఉంటుంది వీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి భవిత కేంద్రంలో పనిచేసే ఉపాధ్యాయులు కూడా సమ్మెలో భాగస్వాములు కావడంతో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే ప్రభుత్వము స్పందించాలని కోరుతున్నారు సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని వారికి పేస్కేల్ వర్తింప చేయాలని ప్రతి ఉద్యోగికి పది లక్షల బీమా తో పాటు పదిలక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఎస్ ఎస్ ఎస్ఎ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25లక్షలు ఇవ్వాలని ప్రభుత్వ విద్యాశాఖ నియమకాలలో వెయిటేజ్ కల్పించాలని పి టి ఐ లకు 12 నెలల వేతనం వర్తింపజేయాలని ఎస్ ఎస్ ఏ ఉద్యోగులందరికీ విధానాన్ని తొలగించాలని వారు డిమాండ్లతో సమ్మె చేస్తున్నారు ఎనిమిది రోజులుగా కస్తూరిబా భవిత కేంద్రాలలోని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం స్పందించి సమ్మెను విరమింప చేయాలని కోరుతున్నారు

## పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థికి పాము కాటు

నిలకడగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితి.





మెట్ పల్లి, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో బుధవారం ఉదయం ఓంకార్ అఖిల్ అనే 8 వ తరగతి విద్యార్థి పాము కాటుకు గురవడంతో కోరుట్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే.. మెట్ పల్లి పట్టణానికి చెందిన ఓంకార్ అఖిల్ అనే విద్యార్థి పెద్దాపూర్ గురుకులంలో స్నానం చేసే సమయంలో చేతి కి నొప్పి రావడంతో.. ఈ విషయాన్ని అఖిల్ తోటి విద్యార్థులకు తెలిపాడు. ఆ విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కి సమాచారం ఇవ్వగా.. ప్రిన్సిపాల్ ఇద్దరు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థి తల్లిదండ్రుల సమక్షంలో కోరుట్లలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ముందు జాగ్రత్తగా ఆ విద్యార్థికి డాక్టర్లు యాంటీ వీనమ్ ఇంజక్షన్ ఇచ్చి వైద్యం అందించారని, డాక్టర్ల పర్యవేక్షణలో ఆ విద్యార్థి ఉన్నారని ఉప వైద్యాధికారులు ఎన్, శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్ లు తెలిపారు. 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచారని, ఆ తర్వాత డిశ్చార్జి చేస్తామని డాక్టర్లు పేర్కొన్నారు. కాగా మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, ఉప వైద్యాధికారులు, మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి లు హాస్పిటల్ వెళ్లి విద్యార్థి ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ఎలాంటి ఇబ్బంది లేదని వారు తెలిపారు. విద్యార్థి పాము కాటుకు గురైన విషయం రాత్రి వరకు ఎవరికి తెలియనివ్వకుండా గోప్యంగా ఉంచడం వెనుక ఆంతర్యం ఏమిటి.. అని సామాజిక మాధ్యమాల్లో పలు రాజకీయ నాయకులు పోస్ట్ లు పెట్టడంతో ..రాత్రికి రాత్రే అధికారులు పెద్దాపూర్ గురుకుల పాటశాల సందర్శించారు. ఏది ఏమైనా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తరచుగా అస్వస్థతకు గురవడం ..ఎన్ని వసతులు మెరుగు పరచినా ఇలాంటి సంఘటన లు చోటుచేసుకోవడం వెనుక కారణాలు మాత్రం తెలియడం లేదు.

## అర్హులైన భూ నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం అందించాలి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథనిరూరల్ ప్రభాతవార్త** నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హై వే కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం అందించాలని కోరుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు కు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వినపతిపత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని మినిష్టర్ క్యాంప్ కార్యాలయంలో మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన సుమారు 20మంది భూ నిర్వాసిత బాధిత రైతులతో మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి ఇక్కడి రైతుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భూ నిర్వాసిత రైతులకు నష్టం జరగకుండా నిజమైన రైతులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందించాలని ఆయన మంత్రి శ్రీధర్ బాబును కోరారు. అర్హులైన రైతులందరికి ప్రభుత్వం ద్వారా సరైన నష్ట పరిహారం అందేలా తగు చర్యలు చేపడతానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ వెంట పుట్ట పాక గ్రామానికి చెందిన పోరెడ్డి తిరుపతి రెడ్డి, చాట్లపల్లి సంతోష్, శీలం ప్రభాకర్, సవాయి గణేష్, ఈసంపల్లి చంద్రమూర్తి, మిట్ట రాజశేఖర్, రేసు అచ్చిబాబు, రొడ్డ సాయి కృష్ణ, రైతులు ఉన్నారు.

## ఆనందగిరి సుందరధర్మ శాస్త్రా ఆలయంలో సంకష్ట చతుర్థి పూజలు

గంగాధర.. ప్రభాత వార్త

గంగాధర మండలం మధురనగర్ లోని ఆనందగిరి సుందరదార్మ శాస్త్రా ఆలయం లోఆలయ ధర్మకర్తలు శ్రీ రామ్ శ్వేతా మధుకర్ వారి ఆధ్వర్యంలో ప్రతి మాసంలో సంకష్ట గణపతి కి ఫల ఫాంచామృతాలతో అభిషేకం మరియు పూజలు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు .



# చొప్పదండి వార్త




## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు


చొప్పదండి ప్రభాతవార్త




యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్ ఐ విజయభాస్కర్ అన్నారు ఈ మేరకు మంగళవారం మండలం పరిధిలోనిగుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల పైన నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు నేటి యువత చెడు మార్గాలను విడిచి పెడితే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు మత్తు పదార్థాలను సేవించడం వలన అనారోగ్యం పాలవుతారని అన్నారు విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు అమ్మిన సేవించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. మత్తు పదార్థాల వలన విద్యార్థుల భవిష్యత్తు అందకారమయం అవుతుందని, జీవితంలో నిష్ప్రయోజకులుగా మిగిలిపోతారని విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు మరియు ఎక్సైజ్ సిబ్బంది శ్రీలత, రమాదేవి పాల్గొన్నారు

## అయ్యప్ప దేవాలయంలో ఘనంగా మహా పడి పూజ

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికి చెందిన కత్తి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహపడిపూజ ను, శ్రీ వెంకటేశ్వర మణికంఠ అయ్యప్ప దేవాలయం లో నిర్వహించారు ఆలయఅర్చకులు బ్రహ్మశ్రీ ఫాలోజ్ చరణాచార్యులు ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో కత్తి సాయి చరణ్ కన్నె స్వామి చేత దివ్య పదునెట్టబడి మహా పడిపూజ కార్యక్రమం అభిషేకాలు, పేటతుళ్ళి ఆటలు, భజన కార్యక్రమలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్నన్న మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మునిసిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, దండె రవిందర్, పుసాల భూమేష్ మరియు భజన కళాకారులు స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## బోరు బావి వద్ద షార్ట్ సర్క్యూట్ తో గేదే మృతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త** చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి వెంకటేష్ యొక్క వ్యవసాయ పాడి గేదె తమ బోరు బావి వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బుధవారం రోజున మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. దాదాపుగా గేదె విలువ 60 వేల రూపాయల వరకు ఉంటుందని రైతు వెంకటేష్ తెలపడం జరిగింది. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిన పాడి గేదెను పెంచుకుంటున్న యజమాని వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# వీకెండ్ టూర్ లాగా వేములవాడకు వస్తున్న చల్మెడ

- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శించే హక్కు చల్మెడకు లేదు
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా

కొనరావుపేట, ప్రభాతవార్త.



శని, ఆదివారాల్లో ఏదో వీకెండ్ టూర్ లాగా వేములవాడకు బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహ రావు వస్తున్నారని, ఈ క్రమంలో విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై విమర్శలు చేస్తున్నారని, ఇది ఆయనకు తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గానీ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శించే హక్కు చల్మెడ లక్ష్మినర్సింహ రావుకు లేదని అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములవాడలో ఎక్కడ అభివృద్ధి కనబడటం లేదని, కేవలం ఫొటోలకు మాత్రమే ఫోజులు ఇస్తున్నారని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను చల్మెడ విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఏడాది పాలనలో వేములవాడ నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రారంభించారని, అంతేగాకుండా సాధారణ, దిగువ, మధ్య తరగతి కుటుంబాలకు కూడా ఎల్ఓసిపి ద్వారా, సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా, ఇతర కార్యక్రమాల ద్వారా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాగా పని చేస్తున్నారని అన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ పని చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మరోసారి చల్మెడ లక్ష్మినర్సింహ రావు విమర్శిస్తే సహించబోయేది లేదని, వేములవాడ నియోజక వర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో చల్మెడను తిరిగి కరీంనగర్‌కు పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళపల్లి ప్రబాకర్, చేపూరి గంగాధర్, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మందాల లింగయ్య, వెంగలి వెంకన్న, మహమ్మద్ అజీమ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ రెడ్డి, సదానందం, శ్రీనివాస్, బొర్ర రవీందర్, దేవరాజు, యాస భాస్కర్, దండెం అశోక్, రవీందర్ రెడ్డి, బోయిని లింబయ్య తదితరులున్నారు.

## క్రీడా రంగంలోనూ బంగారు భవిష్యత్

కొనరావుపేట, ప్రభాతవార్త.



క్రీడా రంగంలోనూ బంగారు భవిష్యత్ ఉంటుందని ఎంపిడిఓ శంకర్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అండర్ 18 విభాగంలో కొనరావుపేట విద్యార్థులు జిల్లాలో రెండవ స్థానంలో గెలవగా, వారిని ఎంపిడిఓ శంకర్ రెడ్డి, ఎంఈఓ మురళీ నాయక్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నాయకులు మాదాసు లక్ష్మణ్ అభినందించారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని, ఆసక్తి గల క్రీడలో నైపుణ్యం పెంచుకొని అందులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సూచించారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు గాయత్రి విద్యార్థి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన పిజి సెకండియర్ చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్ ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్శిటీ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 25 నుంచి జనవరి 5 వరకు పంజాబ్‌లో జరిగే పోటీలకు హాజరుకానున్నాడు. ఈ సందర్భంగా కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పిడుగు శ్రీకాంత్‌ను అభినందించారు. క్రీడా రంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించుకుంటున్న ఈ గుర్తింపు విద్యా, క్రీడా రంగాలలో స్ఫూర్తిదాయకంగా నిలిచేలా చేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు అతని విజయవంతమైన ప్రదర్శన కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యమ్రంలో ప్రిన్సిపల్ జె.రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 9వ రాష్ట్ర మహాసభ పత్రిక ఆవిష్కరణ

గంగారం డిసెంబర్ 18ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ బుధవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు, వట్టం, ఉపేందర్ హాజరై తుడుం దెబ్బ రాష్ట్ర 9వ మహాసభలు డిసెంబర్ 22, 23, తారీకున ఏటూరు నగరంలో జరుగు మహాసభల పత్రికా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఈ నెల ఏటూరునాగారం లో జరిగే మహాసభలకు ఆదివాసీలు భారీగా తరలి వచ్చి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పోలీస్ ఉద్యోగం సాధించిన యువకులకు సన్మానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పల్లి వేణు, అలవాల అరవింద్ ఇటీవల పోలీస్ ఉద్యోగాలను సాధించగా, వారిని స్థానిక నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, స్వీట్ తినిపించి అభినందించారు. యువకులు కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవడం హర్షించదగ్గవిషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశవేణి మహేష్, కచ్చకాయల మహేష్, వంగల శ్రీనివాస్, ఉప్పుల అంజయ్య, కుంటిది నాగరాజు, సింగల్ విండో వైస్ చైర్మన్ మహేష్, కాదాసు అంజయ్య, స్వామిదాస్ తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థులు ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.




రాష్ట్ర స్థాయి బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి అభినందించి, ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేసి రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల అభినందించారు. తెలంగాణ జీవ శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 14 మండలాల నుంచి 52 మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. జీవశాస్త్ర ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గూళ్ల అంజన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మూల నరేష్, పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ పురుషోత్తం పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దొంతుల కుమార్, ప్రధాన బాధ్యులు జొన్నల రవీందర్ తదితరులున్నారు.

వేములవాడ వార్త



## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


చందుర్తి డిసెంబర్ 18 ప్రభాతవార్త:



చాలీచాలని వేతనాలతో గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు మల్యాల నర్సయ్య సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ్ అన్నారు, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి మంగళవారం కార్మికులు తరలివెల్లగా ఇందిరా పార్క్ వద్ద కార్మికులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు, గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోలేదని, ఎన్నికల ముందు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల సమస్యలను పరిష్కరించి పనికి తగ్గ వేతనాన్ని అందజేయాలన్నారు, అనంతరం ఇన్చార్జి ఎంపిడిఓ ప్రదీప్ కు వినతి పత్రాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు నరేష్, కిరణ్ చరణ్ వివిధ గ్రామాల కార్మికుల పాల్గొన్నారు.

## సరస్వతి విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

చందుర్తి, డిసెంబర్18: ప్రభాత వార్త:



చందుర్తి మండల కేంద్రంలోని అప్పటి జిల్లా పరిషత్ పాఠశాలలో 1992 93 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కోసం బుధవారం నాయకులు, పూర్వ విద్యార్థులు భూమి పూజ చేశారు. పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు దేవయ్య స్మారకర్థం కుమారుడు హరికృష్ణ తన సొంత ఖర్చులతో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక పెంటయ్య, సిరికొండ శ్రీనివాస్, పులి సత్తయ్య,కత్తి తిరుపతి గౌడ్, బత్తుల కమలాకర్, గుగ్గిల్ల గంగాధర్ పూర్వపు విద్యార్థులు లింగాల లింగయ్య, గంగాధర్, నర్సయ్య భూమేష్, హైమద్, ఏసు ఎన్ఆర్ఐ మోతే రాములు తదితరులు పాల్గొన్నారు.

## జోగాపూర్ వాసికి ఎల్ ఓ సి మంజూరు

చందుర్తి డిసెంబర్ 18 ప్రభాతవార్త :

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మన్సూర్ అనారోగ్యంతో బాధపడుతుండగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు విషయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2,50,000 ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు నిధులు మంజూరు చేశారు, ఎల్ఓసి మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల గణేష్, నాగం రాజ మల్లయ్య, సాయి తదితరులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మోడల్ స్కూల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- 8 నెలలుగా భోజనం నిర్వహకులకు అందని బిల్లులు
- వారం రోజులుగా భోజనం లేక మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇబ్బందులు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ముత్తారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త.



మోడల్ స్కూల్ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరియాపూర్ మోడల్ స్కూల్‌గా ఏకంగా గత వారం రోజులుగా విద్యార్థులకు భోజనం పెట్టడం లేదని, అయితే భోజనం అందించే నిర్వహకులకు గత ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వం నుంచి బిల్లు రాని కారణంగా భోజనం అందించడం నిలిపివేశారని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా వ్యవహరిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజక వర్గంలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రంలోని మిగతా మోడల్ స్కూళ్లలో పరిస్థితి మరే విధంగా ఉందో అర్థమవుతుందని అన్నారు. మాటల్లో గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు విద్యార్థులకు కనీసం భోజనం అందించడంలో కూడా విఫలమ య్యారంటే కాంగ్రెస్ పాలన విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. మోడల్ స్కూల్స్‌లో 95శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాలలోని పేద బిడ్డలు చదువుకుంటున్నారని, అలాంటి వారి గురించి కనీస ఆలోన చేయని ప్రభుత్వాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ పార్టీ నేతలు ప్రజా సమస్యలు ఎక్కడున్న స్పందిస్తారని, ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొవడానికి సిద్ధమని అన్నారు. మోడల్ స్కూల్‌లోని భోజనం నిర్వహకులకు వెంటనే బిల్లులు చెల్లించి విద్యార్థులకు భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, నాయకులు తిత్తుల శ్రీనివాస్, నాంసాని సమ్మయ్య, గాదం శ్రీనివాస్, మధూకర్ తదితరులున్నారు.

మంథని వార్త



## రాష్ట్ర స్థాయి పోటీలకు కస్తూర్బా విద్యార్థిని ఎంపిక

ముత్తారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త.




ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తొగరి సహస్ర రాష్ట్ర స్థాయి జీవశాస్త్రం ప్రతిభా పోటీలకు ఎంపికయ్యింది. బుధవారం జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి ఈ నెల 28న హైదరాబాద్‌లో జరుగునున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాధవి విద్యార్థిని సహస్రకు ప్రశంసా పత్రం అందజేసి, అభినందించారు. అలాగే కెజిబివి స్పెషల్ ఆఫీసర్ స్వప్న, జీవ శాస్త్రం ఉపాధ్యాయురాలు తోట రాధిక సహస్రను అభినందించారు.

## ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే సర్వే చేయాలి

### సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. మండలంలోని బొద్దుగొండ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలు సేకరిస్తున్న వారికి పలు సూచనలు చేసారు. సర్వేలో పక్కా సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతున్నదని, అర్హులైన లబ్ధిదారుల వివరాలు సేకరించి ఇందిరమ్మ కమిటీ సభ్యులను భాగస్వాములను చేస్తూ నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దామరవంచలో నిర్వహిస్తున్న జిసిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అయోధ్యాపురంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులు త్వరగా రైతుల ఖాతాల్లో పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ తర్వాత గూడూరులోని గిరిజన ఆశ్రమపాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసారు. పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన డైట్ మెనూను తప్పక పాటించాలని ఆదేశించారు. స్టడీరూమ్స్, క్లాస్‌రూమ్స్, టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎస్ఎస్‌సిలో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ స్వేత, ఎంపిడిఒ వీరస్వామి, ఎఓ మాలిక్, ఎంపిఒ సత్యనారాయణ, ఎపిఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజనీతి శాస్త్ర విభాగానికి డా.సారంగపాణి విరాళం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగానికి సంబ ంధించిన పూర్వ విద్యార్థి డాక్టర్ బి. సారంగపాణి, మహ బూబాబాద్ జిల్లా, నల్లబెల్లి మండల మాజీ ఎంపీపీ తను స్వయంగా విభాగానికి వచ్చి చదువుకున్న క్లాస్ రూములను సందర్శించి పూర్వజ్ఞాపకాలను గుర్తుచేసుకొని రాజకీయంగా నేను స్థిరపడటానికి కారణమైన రాజనీతి శాస్త్ర విభాగానికి అలుమ్ని హాల్ అభివృద్ధి కోసం నా వంతు సహకారంగా విభాగానికి రూ.51వేలు విరాళం ఇచ్చారని విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య తెలిపారు.

## ఘనంగా సియం కప్ క్రీడోత్సవాలు

ప్రభాతవార్త సుబేదారి;

తెలంగాణ సియం కప్ సందర్భముగా హన్మకొండ జిల్లా స్థాయి బ్యాడ్‌మెంటన్ షటిల్ క్రీడా పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం లో ఘనంగా జరిగాయి. హన్మకొండ జిల్లా స్థాయి ప్రథమ ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడారుల ఆటల ప్రారంభ అతిధిగా తెలంగాణ బ్యాడ్ మెంటన్ సంఘ అధ్యక్షులు (టి.బి.ఏ), ఏపిసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు హాజరై క్రీడారుల పరిచయం చేసుకొని వారికి అభినందనలు తెలియచరిచారు. హన్మకొండ జిల్లాస్థాయిలో జరుగు క్రీడల్లో గ్రామ, మరియు మండల స్థాయిలో జరిగిన సియం కప్ క్రీడల్లో గెలుపొందిన ప్రథమ ద్వితీయ క్రీడాకారులు మెత్తం 39 మంది స్త్రీ మరియు పురుషుల అండర్ 15, అండర్ 19 వయస్సు గలవారు సింగిల్,డబుల్ మరియు మిక్సుడ్ డబుల్ క్యాటగిరీలలో ఎంపికైన వారితో క్రీడలను హన్మకొండ జేఎన్ఎస్ లో నిర్వహించి రాష్ట్ర స్థాయి లో పాల్గొనుటకు విజేతలైన జట్లను ఎంపిక చేసారు.ఈ కార్యక్రమంలో బ్యాడ్‌మెంటన్ షటిల్ కోచ్ కూరపాటి రమేశ్ ఆధ్వర్యంలో , జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్ సారద్యంలో విజయవంతంగా నిర్వహించారు. వివిద మండలాల నుండి పెద్ద ఎత్తున క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

వేలేరు డిసెంబర్ 18 ప్రభాతవార్త.



బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ ప్రాసెసింగ్ ఆఫీసర్ ఎం అనిల్ కుమార్ కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల రుణాలను మండలంలోని రైతులు, మహిళా సంఘాలు,వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అత్తరునిసా ఆధ్వర్యంలో జరిగిన బ్యాంకు సద్వినియోగం పై అవగాహన కార్యక్రమ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వేలేరు మండలంలోని రైతులు, మహిళా సంఘాల సభ్యులు, వ్యాపారులు కేంద్ర ప్రభుత్వం అందించే డైరీ ఫార్మ్, కోళ్ల ఫారాలు, చేపల పెంపకం లాంటివి కాకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, ట్రాక్టర్ల రుణాలు తక్కువ వడ్డీకే పొందవచ్చునని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ అత్తర్ ఉన్నిసా, ప్రాసెసింగ్ మేనేజర్ ఎం అనిల్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ అసిస్టెంట్ ఫీల్ ఆఫీసర్ ఉక్కాల శ్రీకాంత్, మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత రాణి, మండల రైతులు మరియు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

పర్వతగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసినప్పుడు విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎంఈవో జీ.లింగారెడ్డి అన్నారు. పర్వతగిరి మండలంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రాథమిక స్థాయి, యూపిలెవల్ తెలుగు భాష స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఈవో పాల్గొని మాట్లాడుతూ పాఠశాల సమయుదా సమావేశాల వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేయాలని కోరారు.

## అంతర్ విశ్వవిద్యాలయాల పోటీకి ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :



చెన్నై ఎస్ఆర్ఎమ్ విశ్వవి ద్యాలయంలో ఈనెల 21నుండి 23వ తేదీ వరకు నిర్వహించు అంతర్ విశ్వవిద్యాలయాల స్విమ్మింగ్ పోటీలలో ఆర్ట్స్ కళాశాలలో బిఎస్సి చదువుతున్న వర్షిని ప్రియ పాల్గొంటున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి విద్యార్థిని వర్షిని ప్రియ ను అభినందించారు. కళాశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్స హిస్తున్నామని కళాశాల విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ఆల్ ఇండియా బాక్సింగ్ మహిళ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ మహిళ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. బతిండాలోని గురు కాశీ యూనివర్సిటీలో జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య పీ మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

## సెమినార్ హాల్ పునర్నిర్మాణం చేయాలని వీసీకి వినతి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనాశాస్త్రం మానవ వనరుల విభాగానికి చెందిన సెమినార్‌హాల్‌లో గత 20సంవత్సరాలు అనేక జాతీయసెమినార్స్, కౌన్సిలింగ్‌లు జరిగినాయి. ఇప్పుడు ఈ సెమినార్ హాల్ శిథిలావస్థలో ఉండికాబట్టి పునర్నిర్మానం చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ పాలనాశాస్త్రం మానవ వనరుల నిర్వహణ విభాగం పరిశోధక విద్యార్థులు విసికి వినతిపత్రం అందజేశారు.

## రైస్ మిల్ నిర్మాణ అభ్యంతరాల పై గ్రామసభ

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

గొల్లపల్లి మండలంలోని వెంగళపూర్ గ్రామంలో నిర్మిస్తున్న బాయిల్డ్ రైస్ మిల్ నిర్మాణం పై కొద్ది రోజుల క్రితం అనుమతులు ఇవ్వవ ద్దని



,ఇవ్వాలని గ్రామస్తులు వేరు వేరుగా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీవో సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.పలువురు గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలిపారు బాయిల్డ్ రైస్ మిల్ నిర్మాణం వల్ల వచ్చే కాలుష్యంతో చుట్టూ ఉన్న పంటలు దెబ్బతింటాయని రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అలాగే గ్రామంలోని నీటి వనరులు కలుషితమవుతాయని నిర్మాణం పై అభ్యంతరం వ్యక్తం చేశారు.వారి అభిప్రాయాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు ఎంపీఓ సురేష్ రెడ్డి తెలిపారు.గ్రామ ప్రత్యేక అధికారి డా. రవీందర్, పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు

## గణపతి ఆలయంలో అభిషేకం.

*ధర్మపురి ప్రభాతవార్త*



సంకష్టహర చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం యొక్క అనుబంధ ఆలయమైన గణపతి ఆలయంలో బుధవారం అర్చకులు, వేద పండితులు అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో స్వామివారికి అభిషేకం నిర్వహించిన అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో విజేతగా ధర్మపురి జట్టు.

*ధర్మపురి ప్రభాతవార్త*

సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో ధర్మపురి మండలానికి చెందిన బాలికల జట్టు విజేతగా నిలిచింది.ఇట్టి పోటీలో వివిధ మండలాల నుండి 20 జట్లు పోటీ పడగా ధర్మపురి బాలికల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టు సభ్యులతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన ట్రైనర్స్ ను మండల విద్యాధికారిని సీతాలక్ష్మి అభినందించారు.



## భక్తి శ్రద్ధలతో దొంగ మల్లన్నకు బోనాలుభక్తుల ప్రశంసలు పొందుతున్న గొల్లపెల్లి ఎస్ ఐ

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న) జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి జాతరలో తప్పిపోయిన పిల్లలను వెతికి తల్లితండ్రులకు అప్పగించి భక్తుల ప్రశంసలు పొందుతున్నారు గొల్లపల్లి పోలీసులు. బుధవారం ఐదవవారం కావడం ఇంకా రెండు వారాలు మిగిలి ఉండటంతో



వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఆలయ ఉత్సవ నిర్వహణ కమిటీ ఆద్వర్యం లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారు.భక్తులు బోనాలను నెత్తిన ఎత్తుకొని ఒగ్గ పూజారుల, డమరుకనాధాల నడుమ భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ ఇష్టదైవానికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుటున్నారు ఆలయ పూజారులు రాజేందర్ శర్మ వేద మంత్రోచ్చారణాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని దర్శించు కునేందుకు ఉదయం నుంచి ఆలయం ఎదుట పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు.భక్తులు నిలువెత్తు బెల్లం తులాభారం వేయించి కుల దైవానికి ఒగ్గ పూజారుల సమక్షంలో పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు.జాతర లో తప్పిపోయిన పిల్లలను వెతికి తల్లితండ్రులకు అప్పగించి భక్తుల ప్రశంసలు పొందుతున్నారు గొల్లపల్లి ఎస్ ఐ చిర్ర సతీష్ కుమార్,పోలీసు సిబ్బంది.భక్తులకు కావల్సిన అన్ని వసతులు అందిస్తున్నామని బుధవారం టికెట్లు ఇతరముల ద్వారా 57 వేల ఆదాయం వచ్చినట్టు ఆలయ ఫౌండర్ ట్రస్టి కొండూరి శాంతయ్య, ఇ వో విక్రమ్ గౌడ్ తెలిపారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో ధర్మపురి విద్యార్థిని ప్రతిభ.

*ధర్మపురి ప్రభాతవార్త.*




దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నేషనల్ ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో ధర్మపురి మండలానికి చెందిన విద్యార్థిని ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించింది. ధర్మపురి మండలంలోని మగ్గిడిలో గల ఆదర్శ కళాశాలకు చెందిన భూక్య శ్రావణి కొన్ని సంవత్సరాల నుండి పవర్ లిఫ్టింగ్ విభాగంలో సాధన చేస్తుంది. కాగా ఢిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొని పథకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్, అధ్యాపకులు అభినందించారు.

## తహసీల్దార్ ను కలిసిన దివ్యాంగులు

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర రాజయ్య,మండల కోశాదికారి దడిగొప్పుల అశోక్ ,సంఘ సభ్యులు గొల్లపల్లి తహశీల్దార్ వరంధన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు



## గ్రామసభల ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేయాలి

*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*

ఇంధిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక ఆయా గ్రామాలలో గ్రామసభల ద్వారానే అర్హులైన వారిని ఎంపిక చేసి మంజూరు చేయాలని, లబ్దిదారులను ఎంపిక చేసే అధికారం ఇంధిరమ్మ కమిటిలకు లేదని భారతీయ జనతాపార్టీ జిల్లా మహిళా మోర్చా అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి ఒక ప్రకటనలో



ఆరోపించారు. ఇంధిరమ్మ కమిటీల ఎంపిక విషయమై బిజెపి సిఎల్పి నాయకులు మహేశ్వరరెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని, తెలంగాణ హైకోర్టు రాష్ట్రప్రభుత్వాన్ని వివరణ కోరిందని, ఈవిషయమై ఇంధిరమ్మ కమిటిలకు ఇంధిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి అధికారాలు ఇవ్వలేదని ప్రభుత్వం సమాదానం ఇచ్చినట్లు, గ్రామసభల ద్వారానే ఇంధిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేయాలని హైకోర్టు తీర్పు వెలువరించిందని పెర్కోన్నారు. ఇంధిరమ్మ కమిటి సభ్యులమని చెప్పుకుంటున్న వారి మాయమాటలు నమ్మి ఆర్థికంగా మోసపోవద్దని సూచించారు. ఇంధిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక సమగ్రంగా జరపాలని, ఎటువంటి అవకతవకలు జరిగి అనర్హులను ఎంపికచేసి అర్హులకు అన్యాయం జరిగితే ప్రజల పక్షాన బిజెపిపార్టీ ఆద్వర్యంలో పోరాటాలకు సిద్దంగా ఉంటామని ఆమే పెర్కోన్నారు.

## 10 లీటర్ల గుడుంబా పట్టివేత..

*మహాదేవపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో బండం రమేష్ కిరాణం వద్ద సుమారు 10 లీటర్ల గుడుంబాను మహాదేవపూర్ పోలీసులు పట్టుకున్నట్లు బుధవారం తెలిపారు. మహాదేవపూర్ ఎస్సై కే . పవన్ కుమార్ కథనం ప్రకారం.. మహాదేవపూర్ గ్రామంలో నిషేధిత గుడుంబాను అక్రమంగా విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో యుక్తంగా అంబటపల్లికి చెందిన బండ రమేష్ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 10 లీటర్ల నిషేధిత గుడుంబా కనబడినట్లు తెలిపారు. వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అట్టి గుడుంబాను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమంగా మద్యం గుడుంబా విక్రయించే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని, అట్టి వారిపై కఠినమైన చర్యలు, కేసులు తప్పవని మహదేవపూర్ ఎస్సై కే. పవన్ కుమార్ హెచ్చరించారు. నిషేధ గుడుంబా విక్రయిస్తున్న వారి సమాచారం అందించాలని ప్రజలను ఎస్ఐ పిలుపునిచ్చారు.

## ముందస్తుఅరెస్టు..

*మహాదేవపూర్, డిసెంబర్ 18, ప్రభాతవాకర్త*



విద్యుత్ శాఖలోని ఔ ట్ సో ర్సిం గ్ ఉద్యోగులుగా పని చేస్తున్న ముగ్గురు వ్యకు _లను హైదరాబాదులో ధర్నా లో పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో మాహదేవ్ పూర్ బస్టాండ్ లో ముందస్తుగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి పిఎస్ కు తీసుకురావడం అయినదని మహదేవపూర్ ఎస్సై కే. పవన్ కుమార్ తెలిపారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో ధర్మపురి విద్యార్థిని ప్రతిభ.

*ధర్మపురి ప్రభాతవార్త.*

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నేషనల్ ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో ధర్మపురి మండలానికి చెందిన విద్యార్థిని ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించింది.ధర్మపురి మండలంలోని మగ్గిడిలో గల ఆదర్శ కళాశాలకు చెందిన భూక్య శ్రావణి కొన్ని సంవత్సరాల నుండి పవర్ లిఫ్టింగ్ విభాగంలో సాధన చేస్తుంది. కాగా ఢిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొని పథకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్, అధ్యాపకులు అభినందించారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ అఖిల్ మహాజన్ లు సంబంధిత అధికారులు, పంచాయతీ కార్య దర్శులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి సమస్య పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ గురించి ఫీల్డ్ లెవల్ నుంచి సమాచారం అందాలని, ప్రతి గ్రామం నుంచి పంచాయతీ కార్యదర్శి గంజాయి సమస్య పరిష్కారం పై సమాచారం అందించాలని, గ్రామంలో ఎవరు గంజాయి కి బానిసలు అవుతున్నారు మొదల వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి సంబంధించి ఎటు వంటి సమాచారం ఉన్నా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో డ్రగ్స్, గంజాయి నివారణపై వ్యాస రచన పోటీలు, పేయింటింగ్ పోటీలు ప్రతి నెలా నిర్వహించాలని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలో సంబంధిత శాఖ అధికారులను పక్కా కార్యాచరణతో కృషి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా బెల్ట్ షాపు లు ఉంటే జిల్లా ఎక్సైజ్ అధికారి 8712658827 నెంబర్ కు సమాచారం అందించాలని, బెల్ట్ షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం సిరిసిల్ల రాజీవ్ నగర్ బస్తీ దవఖానలో ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని అన్నారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని, మా దగ్గర అవసరమైన మేర డ్రగ్స్ నిర్ధారణ కిట్లు, నార్కోటిక్స్ గుర్తించే డాగ్స్ అందుబాటులో ఉన్నాయని వెంటనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సిరిసిల్ల వెంకట ఉపేందర్ రెడ్డి, ఇన్చార్జి డి.పి.ఓ. శేషాద్రి, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, డి.ఐ.ఈ.ఓ. శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ అధికారి పంచాక్షరి, విద్యా అధికారులు పాల్గొన్నారు.

# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

**-ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్**

**-షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ**

**-షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 128 దరఖాస్తుల స్వీకరణ**

కరీంనగర్,ప్రభాత వార్త :

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణపై వివరణాత్మక ఆధ్యయనం కోసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 128 వినతులు, అభ్యర్ధనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ,సామాజిక పరిస్థితులు,చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామన్నారు. కలెక్టర్ తో పలు అంశాలను ఆయన చర్చించారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల పెద్దపల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగులీశ్వరరావు, ఆర్డీఓ మహేశ్వర్, జగిత్యాల డిఎస్సి డివో రాజకుమార్, సిరిసిల్ల డీఎస్సీ డీవో



విజయలక్ష్మి, ఎస్డబ్ల్యూఓ లు తిరుపతి, విజయపాల్ రెడ్డి, అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మల్కాపూర్ లో ఎస్సీ కాలనీ సందర్శన: కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు.

# సిపిఆర్ ప్రక్రియపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు - సిపిఆర్ శిక్షణ కార్యక్రమం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజల ప్రాణాలు సరంక్షించేందుకు ఉపయోగపడే సిపిఆర్ ప్రక్రియపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బబ్లూ విశ్వాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని వివిధ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది విపత్కర పరిస్థితుల్లో సేవలు అందిస్తారని అన్నారు. ఇటీవల కాలంలో ఆకస్మికంగా గుండె పోటు వచ్చి చాలా మంది మరణిస్తున్నారని, యువకులు కూడా గుండెపోటుతో మరణించడం విషాదకరమని, ఆకస్మిక గుండె పోటు సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు సరంక్షించే అవకాశాలు 50శాతం మెరుగవుతాయని అన్నారు. అనంతరం సిపిఆర్ చేసే విధానంపై కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బబ్లూ విశ్వాస్ విపులంగా వివరించారు. దేశంలో జరిగే విపత్కర పరిస్థితుల్లో ఎన్డిఆర్ఎఫ్ బృందాలు పని చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




## విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా చర్యలు

**-ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలో అన్ని మండలాల్లో విద్యుత్ వినియోగదారులు, రైతులు చాలా మంచివారని..వారికి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అవాంతరాలు లేకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎన్ పి డి సి ఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అన్నారు.మెట్ పల్లి, వెంకట్రావుపేట ఇంటర్ లింకింగ్ లైన్ పనులను, ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్132కెవి సబ్ స్టేషన్ పనులను సీఎండీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్ఫార్మర్ కమిటీ రైతు సంఘాల ద్వారా విద్యుత్ సంస్థకు బిల్లుల చెల్లింపు, కెపాసిటర్ ల బిగించుకోవడం తదితర పనుల్లో రైతులు మంచి సహకారం అందిస్తున్నారని, వారికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే బాధ్యత సంస్థలో ప్రతీ ఉద్యోగి తీసుకోవాలని, మంచి పేరు తెచ్చుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.అలాగే ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలు పెంచాలని, అవసరమున్న చోట మధ్యంతర స్తంబాలు వేసి వేలాడే తీగలు సరిచేయాలని, ప్రతీ నెల10 శాతం ట్రాన్స్ఫార్మర్ ల నిర్వహణ చేపట్టి సరి చేయాలని, రాబోయే మూడు నెలల్లోపు జగిత్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా నిలబెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఈ లు అశోక్, తిరుమల్ రావు, ఎస్ఈ లు శాలియా నాయక్, శ్రీనివాస్, డీఈ లు గంగారాం, రవీందర్, గోపీకృష్ణ, ఏడీఈ మనోహర్, ఏఈ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమ, క్షమాపణలోనే దైవత్వం దాగుంది

**- రెవ పాల్సన్ రాజ్ - ఖనిలో ముగిసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తోటి వారిని ప్రేమించటం, జరిగిన తప్పులను క్షమించడంలోనే దైవత్వం దాగుందని వరంగల్ క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రేవ పాల్సన్ రాజు అన్నారు. గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో ఇంటర్ డినోమినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య ప్రసంగీకులుగా వరంగల్ క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రేవ పాల్సన్ రాజు, డైరెక్టర్ జయప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రేవ పాల్సన్ రాజు మాట్లాడుతూ క్రీస్తు పుట్టిన క్షణాలను ప్రపంచ దేశాలు క్రిస్మస్ వేడుకలుగా జరుపుకుంటాయని తెలిపారు. దైవ కుమారునిగా క్రీస్తు ఈ లోకానికి వచ్చి, మానవాళి పాపాలకు సిలువపై మరణించి, మృత్యుంజయునిగా నిలిచి, ఆరోహణమై మానవాళికి క్షమాబిక్షను ప్రసాదించాడని పేర్కొన్నారు. నీతి క్రియలు జరిగించే ఏ మానవునికైనా పరలోక ప్రాప్తి లభిస్తుందని అన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలీ సింగ్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ దంపతులు పాల్గొని గోదావరిఖని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎం.మహిపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.రవిపాల్, జనరల్ సెక్రటరీ డిలైట్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు జె.ప్రహర్షి, ట్రెజరర్ కె.సోలోమోన్ రాజ్, జాయింట్ సెక్రటరీ డి.గాబ్రియల్, మీడియా కో ఆర్డినేటర్లు విలాసాగరపు శ్రీనివాస్‌తోపాటు వేల సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## నవోదయ కేజీబీవీ స్కూళ్లకు స్థలం కేటాయించాలని అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల అర్ డి వో కార్యాలయంలో జగిత్యాల కు ప్రభుత్వం ద్వారా మంజూరవుతున్న నవోదయ స్కూల్, కేజీబీవి కోసం జగిత్యాల రూరల్ మండలం లో,మహిళ శక్తి భవనానికి జగిత్యాల పట్టణం లో అవసరమైన స్థలం కేటాయించడం గురించి అధికారులతో చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆర్డీవీ మదుసుదన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.